
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



Reg.No : AMC/NTR/DCO/2024/03

BHAVANI

BHAVANI MUTUALLY AIDED COOPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే గుర్తింపబడిన సంస్థ)
మీ పొదుపుకి... మీ రాబడి... బంగారు భవిష్యత్తు కోసం
చిన్న డిపాజిట్ ... పెద్ద రాబడి ...
Plot No. 71, Road No.3, P&T New Colony No.2,
VIJAYAWADA - 520 008. Ph : 0866 2489456, M : 898 575 3456.



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 330 | ది. 16-3-2026 | సోమవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 330 | Date : 16-3-2026 | Monday | Pages : 8 | Rs.1/- |




## నిస్వార్థ ప్రజా నాయకుడు కావూరి సాంబశివరావు

### -ముఖ్యమంత్రి చంద్రబాబు ఘన నివాళి



**హైదరాబాద్,మార్చి 15 (వార్తాప్రభ) :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు కావూరీ సాంబశివరావు కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు ఆదివారం హైదరాబాద్‌లో పరామర్శించారు. హైదరాబాద్‌లోని కావూరు నివాసానికి వెళ్లిన ముఖ్యమంత్రి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి సంతాపం తెలియజేసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ కావూరు సాంబశివరావు ప్రజాప్రతినిధిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా దేశానికి మరియు రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ కట్టుబడి పనిచేసిన నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అభివృద్ధి, పారిశ్రామిక రంగాల్లో ముందడుగు వేసేందుకు ఆయన చేసిన కృషిని సీఎం గుర్తుచేసుకున్నారు. పార్లమెంట్‌లో పలు కీలక అంశాలపై చురుకుగా స్పందిస్తూ రాష్ట్ర ప్రయోజనాల కోసం కావూరు సాంబశివరావు గళమెత్తారని, ప్రజలతో సన్నిహితంగా మెలిగి వారి విశ్వాసాన్ని పొందిన నాయకుడిగా ఆయన నిలిచారని చంద్రబాబు పేర్కొన్నారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటని, ప్రజాసేవకు అంకితమైన నాయకుడిని కోల్పోయామని సీఎం అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు


23వ వర్ధంతి



స్వర్గీయ వెంకట లక్ష్మమ్మ
మరణం: 16-03-2003
మంచికి, మానవత్వానికి మారుపేరైన మీరు
మా అందరిని వీడి నేటికీ 23 సంవత్సరాలు గడిచినను
మీ మధుర జ్ఞాపకాలు మాలో పదిలంగా ఉన్నాయి.
మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్ధిస్తూ..
మీ ఆత్మ శాంతి కోసం నేడు దివ్యాంగులకు అన్నదానం,
విద్యాదానం, వస్త్రదానం చేస్తూ...
సదా మీ స్మరణలో..
మీ
సగిలి చారిటబుల్ ట్రస్ట్
శ్రీ మురళీ మనోహర్ రెడ్డి - మేనేజింగ్ ట్రస్టీ
డా. జయభారత్ రెడ్డి - ట్రస్టీ


# అన్ని మతాల వారు సోదర భావంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిద్దాం -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**హైదరాబాద్,మార్చి 15 (వార్తాప్రభ) :** అన్ని మతాలకు చెందినవారు కలిసికట్టుగా సోదరభావంతో ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించుకుందామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రంజాన్ ఇఫ్తార్ విందు సందర్భంగా పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మైనారిటీల అభ్యున్నతికి సాధ్యమైనంత మేరకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మైనారిటీ సంక్షేమ శాఖ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. "రంజాన్ మాసం ఒక పండుగ మాత్రమే కాదు. విలువలను గుర్తుచేసే పవిత్ర మాసం. నెల రోజులపాటు ఆత్మశుద్ధితో పరులకు సహకారం అందిస్తూ అందరితో సత్సంబంధాలను కొనసాగించడమే రంజాన్ మాసం పవిత్రత" అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తన సందేశంలో పేర్కొన్నారు. ఈ ఇఫ్తార్ విందులో మంత్రులు మహమ్మద్ అజారుద్దీన్ గారు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి , పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, లోక్‌సభ సభ్యుడు అసదుద్దీన్ ఓవైసీ, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి నవీన్ యాదవ్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ముస్లిం మతపెద్దలు, మైనారిటీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్ కి మంత్రి పదవి, షబ్బీర్ అలీ కి సలహాదారుగా, క్రికెటర్ మహమ్మద్ సిరాజ్‌కు, బాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్‌కు డీఎస్పీగా ఉద్యోగ కల్పించడమే కాకుండా 2 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించాం. 8 మంది మైనారిటీ నాయకులను వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లుగా నియమించాం.. " అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈ రంజాన్ పండుగ ప్రజల్లో సఖ్యత, సోదరభావం తీసుకొచ్చి హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రిస్టియన్లు అందరూ మత సామరస్యంతో రాష్ట్ర అభివృద్ధి ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. ప్రతి సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో మైనారిటీలకు సింహ భాగమిచ్చి ముందుకు నడిపిస్తున్నామని, ఇంటిగ్రేటెడ్ హాస్టళ్లలో మైనారిటీలకు అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. "ఈ ప్రభుత్వం మనందరిదీ. నేను మీ సోదరుడిని. మనమందరం కలిసి తెలంగాణ, హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం. అందరం కలిసి కష్టపడితేనే ఈ రాష్ట్రం, దేశం ప్రగతి పథంలో ముందుకు సాగుతాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో మీ అందరి సహకారం కావాలి" అని కోరారు.

# అభివృద్ధికి విద్యే తారక మంత్రం

### -జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్.





**విజయవాడ,మార్చి 15 (వార్తాప్రభ) :** అభివృద్ధికి విద్యే తారక మాత్రం అని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు వల్లాల నవీన్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో యాదవుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన తన సన్మాన కార్యక్రమం లో వారు పాల్గొని మాట్లాడుతూ యాదవులు ధైర్యంగా, తెలివిగా, ధర్మంగా అభివృద్ధి వైపు ప్రయాణించాలని కోరారు. న్యాయం ధర్మం కోసం మనం ప్రయత్నం చేస్తే భగవంతుడు మనకి అండగా నిలుస్తాడని ఆయన పేర్కొన్నారు. పిల్లలకు సంపద కన్నా విద్యను అందించాలని వారు బాగా చదువుకొని ఉన్నత స్థానంలో నిలబడితే అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యపడుతుందని నవీన్ పేర్కొన్నారు. విద్య ఉంటేనే సమాజంలో బీసీలకు జరుగుతున్న అవమానాలను తట్టుకుని ధైర్యంగా నిలబడగలమని పేర్కొన్నారు. రాజకీయంగా, అక్రమ అధికారుల వల్ల అనేక ఇబ్బందులు తన తండ్రికి ఎదురైన మొక్క బోని దీక్షతో తెలుగు రాష్ట్రాలలోని యాదవులకు మరియు తనను నమ్మి వచ్చిన లక్షలాదిమందికి అండగా తన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ నిలిచారన్నారు. శ్రీకృష్ణ భగవానుని ఆశీస్సులే తన కుటుంబానికి అండగా నిలిచాయన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలే కాక తెలుగు రాష్ట్రాల్లోని యాదవ ఆత్మ బంధువులు తన విజయానికి అహర్నిశలు కృషి చేశారని వారందరికీ పేరు,పేరున ధన్యవాదాలు తెలుపుతున్నా అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టబడి తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వటమే కాక, వారి మంత్రివర్గం మొత్తం, కాంగ్రెస్ పార్టీ నాయకుల, పెద్దల తోడ్పాటు అందించడం వల్ల అద్భుతం మెజార్టీ జూబ్లీహిల్స్ లో సాధ్యపడిందని పేర్కొన్నారు. రాష్ట్ర విడిపోయిన తెలుగు రాష్ట్రాల్లోని యాదవులు అభిమానంగా ఒకరికి ఒకరు సహకరించుకుంటూ న్యాయం ధర్మం వైపు నిలబడాలని సమాజానికి సహాయం చేయాలని నవీన్ యాదవ్ కోరారు. తెలుగు రాష్ట్రాల్లోని యాదవులకు తన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ లాగా తన శక్తి మేర అండగా నిలుస్తానని సమావేశంలో అర్షధ్వానాల మధ్య నవీన్ ప్రకటించారు. సమావేశంలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నేను ఉన్నాను అని భరోసా కల్పించే కల్మషం లేని శ్రీశైలం అన్న మంచి మనిషి కుమారుడైన నవీన్ యాదవ్ అందరివాడిగా నిలిచారన్నారు. అన్ని వర్గాలతో చిన్న వయసులోనే సేవాతత్పరతో ఆత్మీయంగా మలిగిన నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ లో అద్భుత విజయాన్ని అందుకోవటం ఆశామాషీ విషయం కాదన్నారు. తండ్రి మంచితనాన్ని పూనికి పుచ్చుకున్న నవీన్ యాదవ్ అభివృద్ధిలో వారి తల్లి శుభాశీస్సులే కాక వారి శ్రీమతి ఆత్మీయత గొప్పదన్నారు. యాదవుల ఐకాన్ గా తెలుగు రాష్ట్రాలలో ఆత్మీయునిగా పేరుగాంచిన చిన్న శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ నవీన్ గెలుపు కోసం దేశవ్యాప్తంగా ఉన్న యాదవ ఆత్మ బంధువులు ఆకాంక్ష వ్యక్తం చేశారని, వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. సమావేశానికి అఖిల భారత యాదవ మహా సంఘ జాతీయ సెక్రెటరీ జనరల్ బొడ్డు రమేష్ యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య యాదవ్, ప్రముఖ బిసి నేత డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు యాదవ్, అఖిల భారత యాదవ మహా సంఘం జాతీయ అధ్యక్షులు బుసగాని లక్ష్మయ్య, జాతీయ క్రమశిక్షణ సంఘ చైర్మన్ పి ఎల్ పి యాదవ్, జాతీయ కార్యదర్శి మద్దుల వెంకట కోటయ్య, రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి పేరయ్య, అఖిలభాత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింకా నారాయణ యాదవ్, ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర మాజీ సెక్రటరీ జనరల్ యారాకుల తులసి రామ్ యాదవ్, రాష్ట్ర ప్రముఖ బీసీ నాయకులు డాక్టర్ గంగాధర్, అఖిల భారత యాదవ మహా సంఘం తెలంగాణ అధ్యక్షులు గుంటి శ్రీనివాస్ యాదవ్,మాజీ కార్పొరేటర్ కాకు మల్లికార్జున యాదవ్, నర్సింగ్ మాజీ సర్పంచ్ అశోక్ యాదవ్ తదితరులు మాట్లాడగా సమావేశ ఏర్పాట్లను ప్రముఖ యాదవ్ సంఘ నాయకులు నేర్సు సతీష్ యాదవ్,గోరిపర్తి శ్రీనివాస్ యాదవ్, ఢిల్లీ భూపతి,ఏలికా శ్రీకాంత్, లోయ ప్రసాద్, ఆర్యుల వెంకట సుబ్బారావు, వీర్ల నాని తదితరులు పర్యవేక్షించగా ఈ సమావేశంలో యాదవ నాయకులు కోన గురవయ్య, కటారి రామ్మోహన్రావు, బోను నరేష్, మెరుగు మాల కాళీ యాదవ్, బిఎంకె నాని,సాయినాథ్ యాదవ్, వల్లల వెంకట్ యాదవ్, వెంకట ముని, లక్ష్మణ్ (బెంగళూరు), ఆజాద్ యాదవ్, కపిల్ యాదవ్, తాడిబోయిన బుజ్జి, వంశి యాదవ్, గుడివాడ యాదవ ప్రముఖులు దొక్కు రాంబాబు యాదవ్, జీవీఎల్ నరసింహారావు, డాక్టర్ శ్రీ కృష్ణ యాదవ్, ఏలూరు నాయకులు యు. గోపాలకృష్ణ యాదవ్,నాని, కందుల లీలా కృష్ణ యాదవ్ తదితరులు వేదికపై పాల్గొనగా అంతకుముందు గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను భారీ ఊరేగింపుగా తుమ్మలపల్లి కళాక్షేత్రం కు యాదవ ఆత్మ బంధువులు తీసుకువచ్చారు.

# ధనం మూలం ఇదం జగత్

- **మూడు నాళ్ల ముచ్చటగా మారిన లాటరీ టిక్కెట్ల నియంత్రణ**
- **బడా బాబుల జోలికి వెళ్లరా..? - అధికారుల వాటా 25% అంటగా..?**
- **మళ్లీ కుటుంబాలలో ఆ ప్రశాంతత,ఆనందం ఎన్నడో..?**
- **ప్రభుత్వానికి ఆదాయం లేని నిషేధిత లాటరీ వ్యాపారం - ప్రజలను దోచుకునే వైనం**



**నందిగామ,మార్చి 15 (వార్తాప్రభ) :** మూడు నాళ్ల ముచ్చటగా లాటరీ టిక్కెట్ల నియంత్రణ మారిందని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు.గత వారం నిషేధిత లాటరీ టిక్కెట్ల విక్రయ దారులపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులు దాడులు నిర్వహించిన విషయం పాఠకులకు తెలిసినదే.నిషేధిత లాటరీ టిక్కెట్ల విక్రయాలు రాష్ట్రంలోనే ఎక్కువ స్థాయిలో నందిగామలో జరుగుతున్నాయనేది జగమెరిగిన సత్యం.సాధారణ వ్యాపారస్తులుగ మెదలైన లాటరీ టిక్కెట్ల ఏజంట్లు కోట్లకు పడగలెత్తి అధికారులను శాసించే స్థాయికి ఎదిగారన్నది వాస్తవం.సిక్కిం లాటరీలతో మెదలై సిక్కిం లోటా వరకు విస్తరించాయి సదురు నిషేధిత లాటరీలు.

**బడా బాబుల జోలికి వెళ్లరా..?..** కోట్లకు పడగలెత్తిన ఏజంట్లను కాదని చోటా వ్యాపారస్తులను అదుపులోకి తీసుకుని "మమా" అనిపించటం స్థానిక అధికారులకే చెల్లిందని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.ఏజంట్లను ఏర్పాటు చేసుకోవటంతో పాటు ఆఫీసులను తెరచి బహిరంగంగా నిషేధిత లాటరీల విక్రయాలు సాగిస్తున్న బడా ఏజంట్లు అంటే అధికారులకు ఎందుకు అంతా ప్రేమ అని ప్రజలు నిలదీస్తున్నారు.ఏముంది సర్వం"ధనం మూలం ఇదం జగత్ "కదా అని మళ్లీ ప్రజలు తమలో తామే సమాధానపడుతున్నారు.

**మళ్లీ కుటుంబాలలో ఆ ప్రశాంతత,ఆనందం ఎన్నడో..?..** గత వారం నిషేధిత లాటరీ టిక్కెట్ల వ్యాపారులపై స్పెషల్ బ్రాంచ్ అధికారులు కొరడా ఝుళిపించటంతో రోజు వారి కూలీల కుటుంబాలు ఆనందంగా గడిపారు.సంపాదించిన మొత్తం ఇంటికి చేరటంతో కుటుంబాలలో ఆనందాలు చోటు చేసుకున్నాయి. భార్య భర్తల మధ్య తగాదాలు లేకుండా పిల్లా పాపలతో హాయిగ గడిపామని లాటరీ టిక్కెట్లకు బానిసలైన కొందరి ద్వారా తెలియవచ్చింది.ఏ నాధుడు వస్తాడో ఈ లాటరీను పూర్తిగ నిషేధిస్తారో(ప్రభుత్వం నిషేధించిన స్థానిక అధికారులు నిషేధించలేదుగా)తమ జీవితాలలో సుఖశాంతులు ఎన్నడో..? అని ప్రజలు ఆశాగ ఎదురుచూస్తున్నారు.

**అధికారుల వాటా 25% అంట..?** లాటరీ వస్తే(తగిలితే)జీవితాలు మారుతాయమొ అని ఆశ పడి రోజువారి కూలీలో అధికమొత్తం వెచ్చించి నిషేధిత లాటరీ టిక్కెట్లు కొన్న వారికి అదృష్టం బాగుండి కొన్న టిక్కెట్టుకు బహుమతి గనక వస్తే అప్పటి వరకు లేని అధికారుల భయాన్ని సదరు ఏజంట్లే కల్పించి వచ్చిన ప్రైజ్ మనీలో అధికారుల వాటా క్రింద 25%కట్ చేస్తారని ఆశాపరులు గగ్గోలు పెడుతున్నారు.పోనీ ఆ ఇచ్చే పైకం ఏదో సక్రంగా ఇస్తారు అనుకుంటే పొరపాటే.దానికి అరవై ఆరు పంచాయితీలు.ముప్పై మంది పెద్ద మనుషులు.వారికి నజరానాలు.ఇది ఆశ పడి టిక్కెట్ కొన్న మధ్య తరగతి ఆశాజీవి దుస్థితి.

**ప్రభుత్వానికి ఆదాయం లేని వ్యాపారం - ప్రజలను దోచుకునే వైనం..** ప్రభుత్వం తన ఆదాయాన్ని కాదని పేద ప్రజల కోసం నిషేధించిన లాటరీ టిక్కెట్ల వ్యాపారం నందిగామలో నిరాటంకంగా సాగుతు ప్రజలను నిలువునా దోచుకుంటుంది.ఏలాగు నిర్మూలించలేని లాటరీ టిక్కెట్ల వ్యాపారం పై ఉన్న నిషేధాన్ని ఎత్తి వేస్తే కనీసం ప్రభుత్వానికైన ఆదాయం వస్తుంది కదా అని అమాయకపు సామాన్యుడు అమాయకంగా ఉచిత సలహా ఇస్తున్నాడు.చూద్దాం నియంత్రిస్తారో..?, నిర్మూలిస్తారో..? లేక "ధనం మూలం ఇదం జగత్ "అంటారో వేచి చూద్దాం..!

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన రవికుమార్ కు అభినందన వెల్లువలు



**హఫీజ్‌పేట్,మార్చి 15 (వార్తాప్రభ):**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవి కుమార్ యాదవ్‌ను హఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో మసీద్‌బండ బీజేపీ కార్యాలయంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ రవి కుమార్ యాదవ్ నాయకత్వంలో రానున్న కార్పొరేటర్ ఎన్నికల్లో అసెంబ్లీ పరిధిలో అత్యధిక స్థానాలు సాధిస్తామని,బీజేపీ తిరుగులేని శక్తిగా అవతరించి కాంగ్రెస్,బీఆర్ఎస్ పాలనకు ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కలివేముల మనోహర్,శ్రీధర్ రావు, రవి గౌడ్,మారెళ్ల వెంకటేశ్వర్లు,జగన్ గౌడ్,రాజు యాదవ్,సుబ్బారావు,మోహన్ ముదిరాజ్,రవి ముదిరాజ్, గంగుల అశోక్ నాయి,రాజ్ కుమార్,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి కార్పొరేషన్ కీసర సర్కిల్ బాలాజీ నగర్ లో శ్రీ వరాల ఘనంగా మల్లికార్జున స్వామి దేవాలయ 4వ వార్షికోత్సవం




**జవహర్ నగర్ మార్చి 15:(వార్తా ప్రభ)**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్ పరిధిలోని బాలాజీ నగర్ ఆదివారం రోజు మార్కెట్ రోడ్‌లో ఉన్న శ్రీ వరాల మల్లికార్జున స్వామి దేవాలయం 4వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన మల్లికార్జున స్వామి--భ్రమరాంబ కేతమ్మల కల్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, స్థానిక నాయకులు ఆయనకు సత్కారం చేశారు.ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సాంప్రదాయ విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. భక్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మరియు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస బేకరీ ప్రారంభించిన ముప్పు రామిరెడ్డి



**కీసర, నాగారం, మార్చి 15:(వార్తా ప్రభ)** జిహెచ్ఎంసి వార్డు 5 నాగారం డివిజన్ పరిధి మెయిన్ రోడ్ లో శ్రీనివాస బేకరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కీసర మండలం మాజీ జెడ్పిటిసి ముప్పు రామిరెడ్డి ఈ కార్యక్రమంలో ఘనపురం కొండల్ రెడ్డి, కందాడి యాదం రెడ్డి,మాదిరెడ్డి రాజిరెడ్డి బుల్లబోయిన ప్రవీణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## డబ్బుతోనే అంతా అనుకోకు!!




సిరి సంపదలు ఉన్నాయని పొంగిపోకు
కలిమి ఎప్పుడూ ఒకేలా ఉండదని మరువకు
డబ్బుతో లోకాన్ని కొనలేవని తెలుసుకో
అహంకారంతో ఎదుటివారిని తక్కువ చూడకు!!
ప్రాణం పోయేటప్పుడు పైసా తీసుకెళ్లలేవు
మమకారానికి మించిన నిధి లేదని ఒప్పుకో
అంతస్తులు ఉన్నా మనశ్శాంతి దొరకదని గుర్తుంచుకో
పేదవాడి ఆకలిని చూసి ఎగతాళి చేయకు!!
గుణం లేని చోట ధనానికి విలువ ఉండదు
ప్రేమ లేని ఇంట్లో స్వర్గం కనిపించదు
కాయకష్టం చేసేవాడిని ఎన్నడూ తక్కువ చేయకు
నిజాయితీని వదిలి అడ్డదారులు తొక్కకు!!
అవసరానికి ఆదుకునే మనసును పెంచుకో
ఆశ పెరిగితే ఆయువు తగ్గుతుందని గ్రహించు
బంధాల విలువను వెలకట్టలేవని భావించు
సంతోషం అంటే నగలు నట్రలు కావని తెలుసుకో!!
రేపటి గురించి అతిగా ఆశ పడకు
మట్టిలో కలిసేటప్పుడు ఏదీ రాదని గుర్తుంచుకో
మానవత్వమే నీకు ఇచ్చే నిజమైన గౌరవము
ధనము కంటే దైవత్వం మిన్న అని చాటి చెప్పు!!

**గడ్డం సంతోష్ రాజ్**
గోదావరిఖని

# వెంచర్ గా కోర్టు వివాదాల్లో ఉన్న భూమిలో భారీ నిర్మాణాలు

● నగరపాలక అధికారుల అండదండలు ● సామాన్యులకైతే కాంక్షలు
● బడా రియల్ టర్ల దగ్గర మూడు పూలు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి))** సుజాతనగర్, కార్పొరేషన్ కేంద్రంలో ఆనుకొని కోర్టు వివాదాల్లో ఉన్న భూమిలో నూతన ఇల్లు ఎత్తైన భవనా నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి రియల్ టర్లకు నగరపాలక అధికారులు అండదండలు ఎతియోచ్చగా ఉన్నాయట భారీ ముడుపులు అందాయట సామాన్యులు ఇల్లు కట్టుకోవాలంటే సవాలక్ష ఆంక్షలు పెట్టి అధికారులు అధిక సంపాదనకు అలవాటు పడి రియాల్టర్లు అనుమతి లేని కోర్టు వివాదాల్లో ఉన్న భూమిలో బహుళ అంతక్షులు భారీ నిర్మాణాలు జరుగుతున్న నగరపాలక అధికారులు నోరు మెదపకుండా మౌనంగా ఉండడం పట్ల వారికి భారీ ఎత్తున ముడుపులు అందాయని ప్రజల నుండి విమర్శలు వినపడుతున్నాయి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కరవై, కొన్ని చోట్ల అధికారుల మౌనం లేదా నిర్లక్ష్యం వల్ల అక్రమ కట్టడాలు జోరుగా సాగుతున్నాయని ప్రజల అనుకుంటున్నారుఅక్రమ నిర్మాణాలు జరుగుతున్న సమీప టౌన్ ప్లానింగ్ లేదా మున్సిపల్ అధికారులు పట్టించుకోవట్లేని ప్రజలు ఆగ్రహిస్తున్నారు కోర్టు వివాదంలో (లిటిగేషన్‌లో) ఉన్న భూమిలో నిర్మాణాలు చేపట్టడం చట్టరీత్యా ప్రమాదకరం. అటువంటి భూములపై యథాతథ స్థితి (స్టేటస్ కో) లేదా ఇంజంక్షన్ ఆర్డర్లు ఉంటే, నిర్మాణాలు కూల్చివేతకు గురయ్యే అవకాశం ఉంది. కోర్టు కేసు నడుస్తుండగా ఎలాంటి మార్పులు చేయకూడదు; లేనిపక్షంలో సివిల్ లేదా క్రిమినల్ చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది అంటున్న స్థానికులు వివాదంలో ఉన్న భూమిలో ప్లాట్లు కొన్న ప్రజలు నిర్మించిన భవనాలకు ప్రభుత్వ అనుమతులు రావు. అయినా నిర్మాణాలు కొనసాగుతున్నాయి అంటే నగరపాలక అధికారులు అన్నదండాలు ఉన్నాయని అనుమానాలు రేకెత్తిస్తున్నాయి ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరుస్తారా కోర్టు వివాదాల్లో ఉన్న భూమి అసలు ఎవరికి చెందుతుందో తెలియదు మరి అందులో ఇళ్ల నిర్మాణం చేసుకున్న వారి పరిస్థితి కొన్న వారి పరిస్థితి ఏమిటి రెవెన్యూ రికార్డులు: వివాదంలో ఉన్న భూములను ఆన్‌లైన్‌లో 'లాక్' చేస్తారు, దీనివల్ల క్రయ విక్రయాలు, నిర్మాణాలు నిలిచిపోతాయిసలహా:కోర్టు వివాదాలు ఉన్న భూమిని కొనడం లేదా అందులో నిర్మాణాలు చేపట్టడం క్షేమదాయకం కాదు. చట్టపరమైన సలహా తీసుకుని, కేసు పరిష్కారమైన తర్వాతే నిర్ణయం తీసుకోవడం ఉత్తమం సుజాతనగర్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న భూమి కొనాలన్న ప్రజలు భయపడుతున్నారట ఇకనైనా కోర్టు వివాదాల్లో ఉన్న ఆ భూమిలో నిర్మాణాలను నగరపాలక అధికారులు ఆపుతారా లేదో వేచి చూడాలి

# గోదావరి ప్రక్షాళన!!

● నది తీరాన సన్ డే - ఫన్ డే ● స్వచ్ఛ రామగుండమే ధ్యేయం ● రామగుండం మేయర్ మహంకాళి స్వామి ● నెలకు ఒకసారి నది తీరాన్ని శుభ్రం చేయాలి ● జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ● స్వచ్ఛతలో ప్రజలు భాగస్వామ్యం కావాలి ● మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ





**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 15 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, పది రోజుల "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ఆదివారంతో ముగిసింది. గోదావరిఖని పుష్కర ఘాట్ వద్ద "సన్ డే -- ఫన్ డే" థీమ్‌తో నిర్వహించిన శ్రమదానంలో మేయర్ మహంకాళి స్వామి, జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, అధికారులు స్వయంగా పాల్గొని నదిలోని వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ....నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, ఈ స్వచ్ఛత డ్రైవ్ నిరంతరం కొనసాగుతుందని ప్రకటించారు. రాబోయే గోదావరి పుష్కరాల కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో సుమారు రూ. 150 కోట్లతో అభివృద్ధి పనుల ప్రణాళికను ప్రభుత్వానికి సమర్పించినట్లు వెల్లడించారు. జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి నగరంలో జరుగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, నెలకు ఒకసారి నదీ తీరాన్ని శుభ్రం చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్, కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ....ప్రభుత్వ లక్ష్యం మేరకు కార్పొరేషన్ యంత్రాంగం మొత్తం ఈ ప్రణాళికను విజయవంతం చేయడానికి కృషి చేస్తోందని తెలిపారు. చివరగా, ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై నదిలో వ్యర్థాలు వేయకుండా సహకరించాలని అధికారులు కోరారు.

# పారిశ్రామిక సిరి కాదు..!!

● ప్రాణాంతక రోగాల పుట్ట ● అభివృద్ధి పేరిట అకాల మరణం ● రామగుండంపై కాలుష్య విషం ● నల్లబంగారు నేలలో నల్లబడ్డ ఊపిరితిత్తులు ● మృత్యుగుండంగా మారుతున్న నగరం ● బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి





**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 15 (వార్తాప్రభ ప్రతినిధి)** నల్లబంగారు నేలగా పేరొందిన రామగుండం నేడు కాలుష్య కోరల్లో చిక్కుకుని 'మృత్యుగుండం'గా మారుతోందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పారిశ్రామిక అభివృద్ధి పేరుతో ఇక్కడి ప్రజల ఊపిరితిత్తులు నల్లబడిపోతున్నాయని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం ప్రభుత్వానికి తగదని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే ఉన్న పరిశ్రమల వల్ల రామగుండం దేశంలోనే అత్యంత కాలుష్య నగరంగా నిలిచిందని, దీనివల్ల వేలాది మంది ప్రజలు కిడ్నీ, లివర్, ఊపిరితిత్తులు, గుండె సంబంధిత వ్యాధులతో అకాల మరణం చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**కమీషన్ల కోసమే** ప్రజల ఆరోగ్యం కంటే ప్రభుత్వానికి 'కమిషన్లే' ముఖ్యమైపోయాయని హరీష్ రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాత ప్లాంట్ల కాలుష్యాన్ని నియంత్రించాల్సింది పోయి, కేవలం స్వలాభం కోసం మరిన్ని థర్మల్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని ప్రకటించడం ప్రజలను చంపడమేనని విమర్శించారు. అభివృద్ధి అంటే ప్రజలకు మంచి జీవితం అందించడం కానీ, రోగాల పాలు చేయడం కాదని ఆయన గుర్తు చేశారు.

**పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చచ్చిపోయింది** రామగుండం నియోజకవర్గంలో కాలుష్య నియంత్రణ మండలి వ్యవస్థ పూర్తిగా చచ్చిపోయిందని ఆయన విమర్శించారు. పరిశ్రమల నుండి వెలువడే విష వాయువులను అరికట్టడంలో, నిబంధనలను అమలు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. ఈ నిర్లక్ష్యం వల్ల సామాన్య ప్రజలు ఆసుపత్రుల పాలవుతుంటే, పాలకులు మాత్రం చోద్యం చూస్తున్నారని దుయ్యబట్టారు.

**ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలి** తక్షణమే ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడాలని, కాలుష్యం వెదజల్లే కొత్త ప్లాంట్ల ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని హరీష్ రెడ్డి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రామగుండం ప్రజల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి చేసే అభివృద్ధి ఎవరి కోసం? అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.

# 22 నుంచి రైతు భరోసా నిధుల విడుదల

## నర్మెట్ట నుంచి విడుదల చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్: మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అన్నదాతలకు శుభవార్త వెలువడింది. ఈ నెల 22 నుంచి రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రైతు భరోసా నిధులు విడుదలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో ఆదివారం చర్చించారు. మొదటి విడతగా ఈ నెల 22వ తేదీన సిద్దిపేట జిల్లా నర్మెట్ట నుంచి 70 లక్షల మంది రైతులకు ఎకరం వరకు రూ.3,590 కోట్లు నిధులను రైతుల ఖాతాల్లోకి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బదిలీ చేయనున్నారు. తర్వాత మరో 20 రోజులకు రూ.2,650 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరులోగా మిగతా నిధులు రైతుల ఖాతాల్లోకి బదిలీ చేయనున్నారు. మొత్తంగా 1.50 కోట్ల ఎకరాలకు సంబంధించి రూ.9 వేల కోట్లు రైతు భరోసా నిధులు అన్నదాతల ఖాతాల్లో జమ కానున్నాయి. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## వీహెచ్ఆర్ గొప్ప సంకల్పం!!

● బాటసారుల కోసం చలివేంద్రం ● తల్లిదండ్రులు నేర్పిన తత్వం మానవత్వం ● లక్ష్యం ఒక్కటే ప్రజాసేవ ● వ్యాల్లహరీష్ రెడ్డి



**పెద్దపల్లి/ 8వ కాలనీ: మార్చి 15 (వార్తాప్రభ ప్రతినిధి)**తల్లిదండ్రులు నేర్పిన తత్వం మానవత్వం అని వ్యాల్లహరీష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం 8 ఇంక్లైన్ కాలనీలో ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు వ్యాల్ల హరీష్ రెడ్డి, విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా గొప్ప సేవా దృక్పథంతో సిరికే బస్ స్టాప్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని చలివేంద్రం సమాజానికి అంకితం చేశారు. బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మేడి సదానందం, కార్పొరేటర్లు మందాల కిషన్ రెడ్డి, తాళ్ల రాజయ్య, నాయకులు జహీద్ పాషా, బూరుగు వంశీకృష్ణ, కొండా సురేష్ తదితరులు పాల్గొని ఈ కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. స్థానిక ప్రజలకు, బాటసారులకు ఈ వేసవిలో తాగునీటి ఎద్దడి కలగకుండా ఫౌండేషన్ తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని నాయకులు కొనియాడారు. కాలనీవాసుల అవసరాలను గుర్తించి, సామాజిక బాధ్యతగా ఈ చలివేంద్రాన్ని నిర్వహించడం పట్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులకు పలువురు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రంజాన్ పవిత్ర మైన మాసం.

**ఉపవాస దీక్షలతో శాంతి సౌభాతృత్వం పెంపొందాలి.**
**ఎమ్మెల్యే అరికపుడి గాంధీ**



**శేరిలింగంపల్లి,మార్చి 15 (వార్తాప్రభ):**రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం.ఏ నగర్, స్టాలిన్ నగర్,మక్తా మహబూబ్‌పేట్,సాయి జ్యోతి నగర్ కాలనీలలోని మసీదుల వద్ద నిర్వహించిన బట్టల పంపిణీ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్,నార్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ రంజాన్ పవిత్రమైన మాసమని,ఉపవాస దీక్షలు మరియు ప్రార్థనలతో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలు పండుగను సంతోషంగా జరుపుకునేందుకు బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.ముస్లింల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## సందర్శకులను ఆకట్టుకున్న గాంధీ శిల్ప బజార్ హస్త కళా ఉత్సవం

**పాల్గొన్న కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ వేణుగోపాల చారి తదితర ప్రముఖులు**







**మాదాపూర్,మార్చి 15 (వార్తాప్రభ):**మాదాపూర్ శిల్పారామంలో డెవలప్మెంట్ కమిషనర్ హ్యాండీక్రాఫ్ట్స్, మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మరియు ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న "గాంధీ శిల్ప బజార్" హస్తకళా ఉత్సవం సందర్శకులను ఆకట్టుకుంటోంది. గోండ్ పెయింటింగ్,మంగళగిరి చీరలు, క్రిస్టల్స్,ముత్యాలు, కార్పెట్స్, లక్క బ్యాంగిల్స్, సవర పెయింటింగ్, జ్యూట్ బ్యాగ్స్, చెన్నపట్నం బొమ్మలు,డ్రై ఫ్లవర్స్ వంటి అనేక హస్తకళా ఉత్పత్తులు ప్రదర్శనలో ఉన్నాయి.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా హిందూ సేవ సమితి వెంకట రాధాకృష్ణ ఆధ్వర్యంలో "వందేమాతరం మహోత్సవం" సంగీత,నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ ప్రతినిధి,మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు వానిపల్లి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

# ఎడిటోరియల్

## ఇరాన్ లో రాజరికం పునరాగమనం? అగ్రరాజ్యం మద్దతుతో రెజా పహ్లావీ సంచలన వ్యాఖ్యలు!

ఇరాన్‌లో ప్రస్తుతం ఉన్న ఇస్లామిక్ రిపబ్లిక్ ప్రభుత్వం పశ్చిమ దేశాల దాడులతో పతనం అంచున ఉందన్న వార్తల నేపథ్యంలో, బహిష్కృత మాజీ యువరాజు రెజా పహ్లావీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ ఇరాన్‌లో ప్రస్తుత పాలన ముగిస్తే, దేశ బాధ్యతలను స్వీకరించడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు. 1979లో ఇస్లామిక్ విప్లవం తర్వాత తన కుటుంబాన్ని దేశం నుంచి బహిష్కరించినప్పటికీ, ఇరాన్ ప్రజల సంక్షేమం కోసం తిరిగి రావాలనుకుంటున్నట్లు పేర్కొన్నారు. దశాబ్దాలుగా అమెరికాలో ఉంటున్న పహ్లావీ, ఇప్పుడు ఇరాన్ రాజకీయాల్లోకి అధికారికంగా రీ-ఎంట్రీ ఇవ్వడానికి పావులు కదుపుతున్నారు. కేవలం అధికారాన్ని ఆశించడమే కాదు.. ఇరాన్‌ను తిరిగి గాడిలో పెట్టడానికి పహ్లావీ ఒక సమగ్ర ప్రణాళికను సిద్ధం చేశారు. దీనికి 'ఇరాన్ ప్రోస్పెరిటీ ప్రాజెక్ట్' ) అని పేరు పెట్టారు. యుద్ధం, అంతర్జాతీయ ఆంక్షల వల్ల చిన్నాభిన్నమైన దేశ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడం, దేశంలో శాంతి నెలకొల్పడం, మౌలిక సదుపాయాల మెరుగు ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యం. ఇరాన్ వద్ద ఉన్న అపారమైన చమురు సంపదను ప్రజల శ్రేయస్సు కోసం వాడతామని, ఇస్లామిక్ పాలనలో కోల్పోయిన అంతర్జాతీయ గౌరవాన్ని తిరిగి తెస్తానని హామీ ఇస్తున్నారు. రెజా పహ్లావీ ఇరాన్ చివరి రాజు మహ్మద్ రెజా షా పహ్లావీ కుమారుడు. 1979లో ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం మొదలై.. భారీ ఎత్తున అల్లర్లు చెలరేగడంతో మహ్మద్ రెజా షా పహ్లావీ తన ప్రాణాలు కాపాడుకోవడానికి అమెరికాకు పారిపోయారు. ఆ తర్వాత అయతుల్లా ఖమేనీ నేతృత్వంలో ఇస్లామిక్ ప్రభుత్వం ఏర్పడి, రాజరికాన్ని పూర్తిగా రద్దు చేయడమే కాకుండా పహ్లావీ కుటుంబాన్ని దేశం నుంచి బహిష్కరించింది. అప్పటి నుంచి ఈ కుటుంబం విదేశాల్లో ఉంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పుతోంది. ఇప్పుడు యుద్ధ పరిస్థితులు మళ్లీ ఈ రాజవంశానికి కొత్త ఆశలు చిగురింపజేస్తున్నాయి ఇరాన్‌లో పెరుగుతున్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, కఠినమైన మతపరమైన నిబంధనల వల్ల విసిగిపోయిన ఒక వర్గం పహ్లావీ కాలం నాటి స్వేచ్ఛాయుత జీవనాన్ని కోరుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా మహిళా హక్కుల కోసం పోరాడుతున్న వారు, పాత రాజరికం కాలంలో ఉన్న సామాజిక స్వేచ్ఛను గుర్తు చేసుకుంటున్నారు. అయితే, మెజారిటీ ప్రజలు మళ్లీ రాజరికానికి మొగ్గు చూపుతారా? లేదా ప్రజాస్వామ్య వ్యవస్థను కోరుకుంటారా? అనేది సందేహమే. పహ్లావీ మాత్రం తాను కేవలం దేశాన్ని మార్పు వైపు నడిపించే ఒక సంధానకర్తగా ఉంటానని, భవిష్యత్తును ప్రజలే నిర్ణయిస్తారని చెబుతున్నారు. రెజా పహ్లావీ రాక ఇరాన్‌లో పెను మార్పులకు దారితీయవచ్చు లేదా మరింత అంతర్యుద్ధానికి దారితీయవచ్చు. అమెరికా మద్దతు ఉన్న పహ్లావీ అధికారంలోకి వస్తే పశ్చిమ దేశాలతో ఇరాన్ సంబంధాలు మెరుగుపడే అవకాశం ఉంది. కానీ, 45 ఏళ్ల పాటు ఇరాన్ రాజకీయాల్లో లేని వ్యక్తిని ప్రజలు ఎంత వరకు నమ్ముతారనేది పెద్ద ప్రశ్న. యుద్ధం ముగిసిన తర్వాత ఇరాన్ ఒక కొత్త ప్రజాస్వామ్య దేశంగా మారుతుందా? లేక పహ్లావీ సారథ్యంలో మళ్లీ రాజరికం వైపు వెళ్తుందా? అన్నది కాలమే నిర్ణయించాలి. ఏది ఏమైనా, ఇరాన్ రాజకీయ చదరంగంలో పహ్లావీ ఇప్పుడు ఒక బలమైన పావుగా మారారు.

## జనగణనను సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్.**

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**,భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న జనాభా గణన--2027 కార్యక్రమాన్ని జిల్లాలో ఎటువంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. జనగణనలో భాగంగా మొదటి దశ అయిన గృహాల జాబితా మరియు గృహ వసతుల గణనపై జిల్లా ఛార్జ్ స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి ఆదివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 15, 16, 17 తేదీలలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమంలో అధికారులు జనగణన డేటా సేకరణ విధానంపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లాలో జనాభా గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్దేశించిన విధి విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. జనగణన ప్రక్రియను క్రమబద్ధంగా నిర్వహిస్తూ డేటా సేకరణ సమయంలో ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు. అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జనగణన ప్రక్రియను పారదర్శకంగా, లోపరహితంగా పూర్తి చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలపాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. శిక్షణ కార్యక్రమంలో జనగణనపై డిజిటల్ విధానంలో అవగాహన కల్పించేందుకు జనగణన విభాగం అధికారులు, ట్రైనర్లు సాఫ్ట్‌వేర్ ద్వారా వివరాలు తెలియజేస్తున్నట్లు తెలిపారుజనగణన ద్వారా సేకరించే గణాంకాలు గ్రామ, పట్టణ, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు పునాది వంటివని కలెక్టర్ తెలిపారు . పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల కల్పనకు, అలాగే సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరవేయడానికి ఖచ్చితమైన గణాంకాలు అత్యంత అవసరమని తెలిపారు. ఈసారి జనాభా లెక్కలు పూర్తిగా మొబైల్ యాప్ ద్వారా సేకరించబడతాయని తెలిపారు. పౌరులు తమ వివరాలను ఆన్‌లైన్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యం కూడా కల్పించనున్నట్లు చెప్పారు. మొదటి దశలో ఇళ్ల జాబితా సేకరణ, రెండో దశలో జనాభా వివరాల సేకరణ జరుగుతాయని వివరించారు. ప్రతి ఎన్యూమరేటర్ తనకు కేటాయించిన లాగిన్ వివరాలతో యాప్‌ను సక్రమంగా వినియోగించడం, డేటా ఎంట్రీ చేయడం, సర్వర్‌కు లింక్ చేయడం వంటి అంశాల్లో నైపుణ్యం సాధించాలని కలెక్టర్ సూచించారు. వయస్సు, విద్యార్హత, వృత్తి, సామాజిక వర్గం, మౌలిక వసతుల వివరాలు వంటి అంశాల్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. ఖచ్చితమైన సమాచారం మాత్రమే నమోదు చేయాలని అన్నారు. గృహ నిర్మాణం, నీటి వనరు, మరుగుదొడ్డి, విద్యుత్, వంట ఇంధనం, ఇంటర్నెట్ సౌకర్యం వంటి 33 అంశాలపై సమగ్ర సమాచారం సేకరించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, జెడ్పిసిఈఓ నాగలక్ష్మి కొత్తగూడెం ఆర్డీవో మధు, ఉదయ భాస్కర్ గణాంక అధికారి, ఈడియం సైదేశ్వర రావు, మాస్టర్ ట్రైనర్లు, తాసిల్దార్లు ఎంపీడీవోలు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ త్యాగం, కరుణకు నిదర్శనం!!

- గంగా-జమున తహజీబ్‌కు ప్రతీకగా ఇఫ్తార్ విందు
- ఐక్యత చాటిన దావత్-ఇ-ఇఫ్తార్ కార్యక్రమం
- సమాజంలో సౌహార్దత, శాంతి వర్ధిల్లాలని ఆకాంక్ష
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్






**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 15 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం, గోదావరిఖని గడ్డపై గంగా-జమున తహజీబ్ సంస్కృతి మరోసారి వెల్లివిరిసింది. ఆదివారం సాయంత్రం గోదావరిఖని పాత మున్సిపల్ కార్యాలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలు, ఆత్మీయ ఆలింగనాలతో సందడిగా మారింది. రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఏర్పాటు చేసిన 'దావత్-ఇ-ఇఫ్తార్' విందు ముస్లిం సోదర సోదరీమణుల మధ్య ఐక్యతను చాటిచెప్పింది. ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యే స్వయంగా ఇఫ్తార్ విందులో పాల్గొని, అందరితో కలిసి కూర్చుని ఫలహారాలు స్వీకరించడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....."రంజాన్ కేవలం ఉపవాసాల మాసం మాత్రమే కాదు.. అది త్యాగానికి, కరుణకు, ఓర్పుకు ఒక గొప్ప పాఠం" అని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ శాంతి సౌఖ్యాలతో వర్ధిల్లాలని, ఈ పవిత్ర మాసం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. మేయర్, డిప్యూటీ మేయర్, ఇతర ప్రజాప్రతినిధుల సమక్షంలో జరిగిన ఈ వేడుక, నియోజకవర్గంలో మత సామరస్యానికి అద్దం పట్టింది. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముస్లింలకు ఆయన పేరుపేరునా రంజాన్ శుభాకాంక్షలు ముందస్తుగా తెలియజేశారు.

# పేట లో ఆటో కార్మికులకు రంజాన్ తోఫా

**మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని బాషా ఆధ్వర్యంలో రంజాన్ తోఫా.**





**అనుమసముద్రంపేట మార్చి 15 (వార్తాప్రభ)** ఏ ఎస్ పేట గ్రామం లోని 80 మంది ఆటో కార్మికులకు తన సొంత నిధులతో రంజాన్ తోఫా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని బాషా గారు మాట్లాడుతూ ఆటో కార్మికులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. తను కూడా తోటి ఆటో కార్మికుడిలా ఆటో కార్మికులందరితో కలసి మాట్లాడుతూ తన జీవితం కూడా ఆటో కార్మికునితోనే ప్రారంభం అయిందని మండలంలో ఇప్పటికీ తన పేరు ఆటో సందాని అంటే అందరికీ సుపరిచితుడి నని ఆయన తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో పండగ జరుపుకునేందుకు తన వంతు సహకారంగా రంజాన్ తోఫా అందజేయడం జరిగిందని పేదలకు రంజాన్ మాసంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తే అదే తనకు నిజమైన రంజాన్ సంతోషాన్ని కలిగిస్తుందని ఆయన తెలిపారు. అలాగే రంజాన్ తోఫా తీసుకున్న ప్రతి ఒక్కరికి రంజాన్ పండుగ రోజు చికెన్ తీసుకునేందుకు ముందస్తుగానే వారికి టోకెన్లు కూడా అందజేశారు. రంజాన్ రోజున ప్రతి ఒక్కరూ ఆ టోకెన్ ఇచ్చి చికెన్ షాపుల్లో చికెన్ తీసుకోవాలని ఆయన ఆటో కార్మికులకు తెలిపారు. రాబోవు రోజుల్లో తన వంతు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి పేద తరగతి ప్రజలకు అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఏ ఎస్ పేట స్థానిక ముస్లిం మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# మానసిక ప్రశాంతతతో అత్యుత్తమ ఫలితాలు

**బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులకు మంత్రి సవిత పిలుపు**



**అమరావతి :మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నేటి నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత శుభాకాంక్షలు తెలియజేశారు. ఎటువంటి ఆందోళనకు, మానసిక ఒత్తిడికి గురి కావొద్దని, మానసిక ప్రశాంతతతో పరీక్షలు రాసి, అత్యుత్తమ ఫలితాలు రాబట్టాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో నేటి నుంచి ప్రారంభం కాబోయే పదో పరీక్షలకు 13,604 మంది బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. వారిలో బీసీ హాస్టళ్ల విద్యార్థులు 8,068 మంది, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు 5,536 మంది ఉన్నారన్నారు. పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు రాబట్టడానికి బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ, మెటీరియల్స్ అందజేశామన్నారు. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. విద్యార్థి దశలో పదో తరగతి ఎంతో కీలకమన్నారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేరుస్తూ, ఉపాధ్యాయుల దిశానిర్దేశంలో అత్యుత్తమ మార్కుల సాధించాలన్నారు. పరీక్షలకు మానసిక ప్రశాంతతతో హాజరుకావాలని, ఎటువంటి ఆందోళనకు, మానసిక ఒత్తిడికి గురి కావొద్దని విద్యార్థులకు మంత్రి సూచించారు. టెన్త్ విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. పరీక్షా కేంద్రాలకు హాల్ టికెట్లతో ముందుగానే చేరుకోవాలన్నారు. బీసీ బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లో మౌలిక సదుపాయలు, పౌష్టికాహారంతో కూడిన మెనూ అందిస్తోందన్నారు. విద్యార్థులకు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించడమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. గతేడాది ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఈ ఏడాది కూడా ఎంజేపీ విద్యార్థులతో పాటు బీసీ హాస్టళ్ల విద్యార్థులు కూడా టెన్త్ పరీక్షల్లో వంద శాతం మేర ఉత్తీర్ణతా శాతం సాధించి, కూటమి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని మంత్రి ఆకాంక్షించారు. డీబీసీడబ్ల్యూవోలు, ఇతర సిబ్బంది పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల వెంటే ఉండాలని, పరీక్షలు అవ్వగానే వారిని తిరిగి హాస్టళ్లకు, ఎంజేపీ స్కూళ్లకు క్షేమంగా తీసుకురావాలని మంత్రి సవిత ఆదేశించారు


# ఆంధ్రప్రదేశ్‌లో 150 మంది ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్లకు నియామక పత్రాలు

**అంకితభావంతో విధులు నిర్వహించాలి - అక్రమ మద్యం నిర్మూలనపై కఠిన చర్యలు: మంత్రి కొల్లు రవీంద్ర**



**అమరావతి:మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కొత్తగా ఎంపికైన 150 మంది ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్లకు నియామక పత్రాలు అందజేశారు. ఎన్ఏసీ కన్వెన్షన్ సెంటర్‌లో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బాధ్యతలను అంకితభావంతో నిర్వహించి శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఎక్సైజ్ శాఖలో యువ రక్తాన్ని ప్రవేశపెట్టి శాఖను మరింత బలోపేతం చేస్తోందన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. శాఖలో మొత్తం 550 సబ్ ఇన్‌స్పెక్టర్ల పోస్టులు ఉండగా, ఒకేసారి 150 మందిని నియమించడం ముఖ్యమైన అడుగు అని తెలిపారు. వీరిలో 38 మంది మహిళలు ఉండటం విశేషమన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టిందని, అందులో భాగంగా మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులను భర్తీ చేసే ప్రక్రియ ప్రారంభించామని చెప్పారు. రాబోయే కాలంలో సుమారు 20 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. 1856లో స్థాపించబడిన ఎక్సైజ్ శాఖ రాష్ట్ర ఆదాయానికి తోడు ప్రజల ఆరోగ్య రక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని మంత్రి తెలిపారు. కొత్తగా నియమితులైన అధికారులు ఎక్సైజ్ విధానాలు, చట్టాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. గత ఐదేళ్లలో శాఖలో సుమారు రూ.3,500 కోట్ల మేర అవకతవకలు జరిగాయని, వాటి వల్ల శాఖ పరిపాలన దెబ్బతిందని ఆయన ఆరోపించారు. అక్రమ మద్యం నిర్మూలన కోసం రాష్ట్రవ్యాప్తంగా "నవోదయం" కార్యక్రమాన్ని మళ్లీ ప్రారంభిస్తున్నామని మంత్రి ప్రకటించారు. అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని కఠినంగా అమలు చేస్తామని తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపాలని కొత్త అధికారులకు సూచించారు. ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య వారధిలా బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ శాఖకు కొత్త అధికారులపై ఎంతో నమ్మకం ఉందన్నారు. శిక్షణ సమయంలో చట్టాలపై సమగ్ర అవగాహనతో పాటు సాంకేతిక పరిజ్ఞానంపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. ఎక్సైజ్ కమిషనర్ చామకూరి శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన మద్యం అందించడమే కాకుండా అక్రమ మద్యం కార్యకలాపాలను అరికట్టడం కొత్తగా చేరుతున్న అధికారుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనసూయా దేవి, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు మరియు ఇతర ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నేడు హజరత్ సయ్యద్ గాలిబ్ షహీద్ బాబా 438వ ఉరుసు మహోత్సవం



Dargah Hazrath Syed Galib Shaheed Baba, Kondapalli, Vijayawada.

**ఇబ్రహీంపట్నం, మార్చి 15 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి ఖిల్లాపై హజరత్ సయ్యద్ గాలిబ్ షహీద్ బాబా వారి 438వ ఉరుసు మహోత్సవం ఈ నెల 16న (సోమవారం) రాత్రి 10 గంటలకు నిర్వహించనున్నారు. కొండపల్లి ముజావర్ వీధి హజరత్ సయ్యద్ గాలిబ్ షహీద్ బాబా వారి దర్గా బిల్డింగ్ నుంచి భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పురవీధుల్లో గుర్రంపై గంధం ఊరేగిస్తారు. తెల్లవారుజామున 4:00 గంటలకు ఖిల్లా రోడ్డు మెట్ల మార్గాన కొండపై దర్గాకు గంధం చేరుకుంటుంది. ప్రత్యేక ప్రార్థనలు తరువాత హజరత్ సయ్యద్ గాలిబ్ షహీద్ బాబాకు గంధం సమర్పిస్తారు. మంగళవారం సాయంత్రం హజరత్ సయ్యద్ గాలిబ్ షహీద్ బాబా దర్గా బిల్డింగ్ వద్ద భారీ అన్నదానం చేయనున్నట్లు ముజావర్ సయ్యద్ నసీర్ తెలిపారు.

## చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**రౌడీ, సస్పెక్ట్ షీటర్లకు సీఐ సుబ్రహ్మణ్యం హెచ్చరిక**



**ఇబ్రహీంపట్నం, మార్చి 15 (వార్తా ప్రభ ప్రతినిధి):** రౌడీ, సస్పెక్ట్ షీటర్లు చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఎ.సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో రౌడీ, సస్పెక్ట్ షీటర్లకు ఆదివారం ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు. రౌడీషీటర్లు చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొని జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, మార్పు చెంది సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, నేరాలకు పాల్పడినా ఉపేక్షించేది లేదన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జవహర్ నగర్ ఇన్స్పెక్టర్ గా.... సైదులు బాధ్యత స్వీకరణ.

**శాంతి భద్రతల పరిరక్షణే ముఖ్యం.**



**జవహర్ నగర్ మార్చి 15: (వార్తా ప్రభ)**జవహర్ నగర్ నూతన ఇన్స్పెక్టర్ గా ఎస్. సైదులు ఆదివారం బాధ్యతల స్వీకరించారు. మల్కాజిగిరి కమిషనరేట్ ఆన్ అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్ లో భాగంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎస్. సైదులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తామని, నేరాలను అదుపులో ఉంచడానికి నూతన పోలీసింగ్ విధానానికి శ్రీకారం చుట్టామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో, చట్ట ప్రకారం వ్యవహరిస్తామని తెలిపారు. నేరాల అదుపులో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, నేరాలను అదుపులోకి తీసుకొస్తామని తెలిపారు. యువత పెడదారిలో పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఇద్రిస్‌అలీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు నూతన సంవత్సర ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ...



**కరీంనగర్,మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగు నూతన సంవత్సరం 2026 ఉగాది క్యాలెండర్ ను ఆదివారం రోజున కరీంనగర్లో మేయర్ కోలగని శ్రీనివాస్ ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కరీంనగర్ విభాగ్ ప్రముక్ ఇప్ప లచ్చన్న మాట్లాడారు. సనాతన ధర్మములో ఈ క్యాలెండర్ కు మహోన్నతమైన ఉందని, ఆంగ్ల సంవత్సరం జనవరి నుండి కాకుండా ఉగాది నుండే నూతన సంవత్సర వ్యవహారాలు జరుగుతాయని తెలిపారు. ఈ క్యాలెండర్ ను కరీంనగర్ మేయర్ చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండ రమణారెడ్డి, జిల్లా ధర్మవరం నిధి ప్రముఖు లంబు సుధాకర్ రెడ్డి, అడ్వకేట్ కే ప్రభాకర్ , ఫుల్ టైమర్ శంకర్ , నరసయ్య , లక్ష్మీరాజ్యంతదితరులు పాల్గొన్నారు.

# రయ్...రయ్... అంటూ అక్రమ గ్రావెల్ తోలకాలు

**పట్టించుకోని సంబంధిత మండల అధికారులు**

**అధికారుల తీరు పై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న ప్రయాణికులు, ప్రజలు**





**చేజర్ల మార్చి 15 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన చేజర్ల గ్రామంలో ఓ వ్యక్తి తన సొంత భవనాన్ని నిర్మించుకున్నారు. అయితే ఈ భవనం చుట్టూ మట్టి తోలుకునేందుకు సిద్ధపడ్డారు. శనివారం సాయంత్రం నుండి ఆదివారం సాయంత్రం వరకు విపరీతంగా అధిక సంఖ్యలో ట్రాక్టర్ లు పెట్టి అక్రమంగా గ్రావెల్ తోలకాలు సాగించడం మండల ప్రజలకు అసౌకర్యాన్ని కలిగించింది.నిత్యం రద్దీగా ఉండే చేజర్ల బస్టాండ్ ఆవరణ మొత్తం అధిక సంఖ్యలో అక్రమ గ్రావెల్ తో ప్రయాణిస్తున్న ట్రాక్టర్లు వాటి నుండి వచ్చే రయ్ రయ్ శబ్దాలు ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యాన్ని అసంతృప్తిని కలిగించాయి. అడ్డూఅదుపు లేకుండా పట్టపగలే ప్రధాన రహదారి అయిన చేజర్ల బస్టాండ్ ఆవరణ నుండి అధిక సంఖ్యలో ట్రాక్టర్లు గ్రావెల్ తోలకాలు జరుగుతుంటే ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత గ్రావెల్ తోలుకునే వ్యక్తిని వివరణ అడగ్గా స్థానిక తహశీల్దారు 200 ట్రిప్పులు గ్రావెల్ తోలుకునేందుకు పర్మిషన్ ఇచ్చాడని తెలిపారు.ఇదే విషయమై స్థానిక వీఆర్వోని వివరణ అడగ్గా స్థానిక తహశీల్దారు 200 ట్రిప్పులు గ్రావెల్ తోలుకునేందుకు పర్మిషన్ ఇచ్చారని తెలిపారు.ఈ గ్రావెల్ తోలకాలుతో ఇటు ప్రయాణికులు అటు ప్రజలు ప్రధాన రహదారులు తిరిగేందుకు అసౌకర్యాన్ని కలిగిస్తుందని గుసగుసలాడారు. స్థానిక తహశీల్దారు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తే అసలు మేము ఎటువంటి రాతపూర్వకంగా గ్రావెల్ తోలేందుకు పర్మిషన్ ఇవ్వలేదని చెప్పారు.ఇటీవల వారు అర్జీపూర్వకంగా అడిగారని నేనైతే ఎటువంటి పర్మిషన్లు గ్రావెల్ తోలుకునేందుకు ఇవ్వలేదని వారు వివరణ ఇవ్వడం జరిగినది. ఇదంతా గమనిస్తే అటు అధికారులను మోసం చేస్తూ తన భవన నిర్మాణం కొరకు దాదాపుగా 200 పై చిలుకు అక్రమంగా గ్రావెల్ ట్రిప్పులు తోలుకున్నారని తెలుస్తుంది.దీనిపై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఈ గ్రావెల్ తవ్వకాలు ఆపాలని స్థానిక మరియు మండల ప్రజలు ఇటు ప్రయాణికులు మరియు ప్రధాన రహదారిలో ప్రయాణించే వాహనదారులు కోరుతున్నారు.

## యోగ చైతన్య యాత్ర ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**ఇబ్రహీంపట్నం, మార్చి 15(వార్తా ప్రభ ప్రతినిధి):-**యోగ అనేది ఒక చక్కని జీవన విధానమని కొండపల్లి మున్సిపల్ చైర్మన్ మరియు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు అన్నారు. శాంతివన్ యోగ ఫౌండేషన్ అధ్యక్షులు ప్రముఖ యోగ గురువు లంకె జనార్ధన్ సంకల్పించిన యోగ చైతన్య యాత్ర ఫెర్రీ రామాలయం నుండి భద్రాచలం రామాలయం వరకు తలపెట్టిన సైకిల్ యాత్రను మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయంగా, స్వచ్ఛందంగా ఎటువండి హడావిడి ఆర్భాటాలు లేకుండా జనార్ధన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఇటువంటి చైతన్య యాత్రలు యోగ పట్ల మక్కువను ఎక్కువ చేస్తాయన్నారు. ప్రతీ ఒక్కరూ జనార్ధన్ సేవలను వినియోగించు కోవాలన్నారు. ఫెర్రీ రామాలయంలో పూజలు నిర్వహించి యాత్రను కొబ్బరికాయ కొట్టి చిట్టిబాబు ప్రారంభించారు. కార్యక్రమం లో యోగ టీచర్ లు లంకె లక్ష్మి, నాగినేని శ్రీనివాస్, మూర్తి, ఏ డి ఈ లు ఏ. శ్రీనివాస్, కె. శ్రీనివాస్ వ్యాగన్ వర్క్ షాప్ ఛీఫ్ సూపరిండెంట్ ఆఫీసర్ కె. మొగిలి కృష్ణమూర్తి, ప్రొఫెసర్ అబ్దుల్ ముజిబ్, గ్రామ పెద్దలు లంకె అంకమోహన్ రావు, డొక్కాదడిశివ, ఎన్ శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రశిక్షణ మహాభియాన్ శిక్షణ ప్రారంభం






**చేజర్ల మార్చి 15 (వార్తాప్రభ)** మండల కేంద్రంలోని విజ్ఞాన్ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో చేజర్ల మండల భారతీయ జనతా పార్టీ పండిట్ దీన్ దయాల్ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమంలో మొదటగా వందేమాతరం గీతాలాపనతో మొదలుపెట్టడం జరిగినది అనంతరం భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశం భారతీయ జనతా పార్టీ సంస్థాగతం సిద్ధాంతాలు పార్టీ బలోపేతం దిశగా ఏ విధంగా ముందుకు వెళ్లాలో ఆ ప్రణాళికలు ప్రకారం ఈ శిక్షణ తరగతులు ఉంటాయని అందుకు అనుగుణంగా ఆదివారం చేజర్ల మండల కేంద్రంలోని ఈ కళాశాల ప్రాంగణంలో చేజర్ల మండల బిజెపి అధ్యక్షులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అల్లం పార్టీ రంగారెడ్డి పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మరియు మండల పార్టీ కమిటీ మెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు

## మార్నింగ్ వాక్ దీర్ఘకాలిక వ్యాదులనుండి రక్షణ కలిగిస్తుంది. .

**-మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి**

**నిర్మల్, మార్చి 15 (వార్తాప్రభ)** మార్నింగ్ వాక్ దీర్ఘకాలిక వ్యాదుల నుండి రక్షణ కలిగిస్తుంద మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి అన్నారు. నిర్మల్ పట్టణంలోని డిగ్రీకళాశాలలో వాకింగ్ అండ్ లాఫింగ్ అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు వారితో కలిసి మార్కింగ్ వాక్ లో పాల్గొన్నారు. వైస్ చైర్మన్ గా ఎన్నికై మొదటి సారి రావడంతో గణేష్ చక్రవర్తిని శాలువాతో సత్కరించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గణేష్ చక్రవర్తి మాట్లాడుతూ.. మార్నిగ్ వాక్ వల్ల బహుళ ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. బరువు తగ్గడాన్ని వేగవంతం చేస్తుందని , శక్తి స్థాయిలను మెరుగుపరుస్తుందని మానసిక స్థితి మరియు జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుందన్నారు. మార్కింగ్ వాక్ నిర్వకులకు కావలసిన అవసరాలపై అసోసియేషన్ సభ్యులు విన్నవించడంతో. అతి త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నాలం శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ భీమ సురేందర్, వైస్ ప్రెసిడెంట్ సనుగుల దేవిదాస్, జాయింట్ సెక్రటరీ అనగందుల రాజు, క్యాషియర్ శంకర్ గౌడ్, ఫౌండర్ ప్రెసిడెంట్ పి. దేవేందర్ రెడ్డి ఈ,సి మెంబెర్స్, మునిందర్ రెడ్డి, పోడెల్లి బాపు, కిష్ట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండే "పది" పరీక్షలు

**సాధారణ పాఠశాలలకు ఒంటి పూట బడులు.**

**మచిలీపట్నం మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పదవ తరగతి పరీక్షలు నేటి నుండే ప్రారంభం అవుతున్నాయి. జిల్లా విద్యాశాఖ అధికారులు పరీక్షా నిర్వహణకు కావలసిన పరీక్షా నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో సూపరింటెండెంట్ లను, డిపార్ట్మెంటల్ అధికారులను, ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగింది.కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారి పరీక్షా నిర్వహణకు కావలసిన ఏర్పాట్లన్నీ పూర్తి చేయడం జరిగింది. డీఈవో యువి సుబ్బారావు మాట్లాడుతూ పరీక్షలు ఉదయం 9:30 నుండి 12:45 వరకు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థిని విద్యార్థులు సకాలంలో పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరుతూ విద్యార్థిని విద్యార్థులకు శుభాభినందనలు తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి ఏ విధమైన సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, అనుమతించబడవని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షా నిర్వహణకు ఫ్లైయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని, తాను కూడా జిల్లా వ్యాప్తంగా పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేయడం జరుగుతుందని డిఇఓ తెలిపారు. ఎలాంటి అవాంఛనీ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కృష్ణాజిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం వందరోజుల యాక్షన్ ప్లాను దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందని, కృష్ణాజిల్లాను పదవ తరగతి ఫలితాలలో మెరుగైన స్థానంలో నిలబెట్టడానికి ఆయా మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వంద రోజులు యాక్షన్ ప్లాన్ కు పూర్తిగా సహాయ సహకారాలు అందించారని, శక్తి వంచన లేకుండా వారు చేసిన కృషికి ధన్యవాదాలు తెలిపారు.

**నేటినుండి ఒంటి పూట బడులు:**

వేసవి తీవ్రత పెరిగిన దృష్ట్యా జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు ఒంటిపూట బడులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పరీక్షా కేంద్రాలు లేని పాఠశాలలు ఉదయం 7:45 నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఒంటి పూట బడులుగా నిర్వహించడం జరుగుతుందని డిఈఓ తెలిపారు. పరీక్ష కేంద్రాలు నిర్వహించే పాఠశాలలు మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# పరీక్షల ప్రభావం... వెలవెలబోతున్న మంగినపూడి బీచ్






**మచిలీపట్నం మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం సమీపంలోని ప్రసిద్ధ పర్యాటక కేంద్రం మంగినపూడి బీచ్ శని, ఆదివారాల్లో సందర్శకులతో కిటకిటలాడుతూ ఉండేది. అయితే గత రెండు వారాలుగా బీచ్‌లో సందర్శకుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. సాధారణంగా వీకెండ్ రోజుల్లో కుటుంబాలు, యువత, పర్యాటకులు పెద్ద సంఖ్యలో బీచ్‌కు తరలివచ్చి సందడి చేస్తుంటారు. కానీ ప్రస్తుతం బీచ్ ప్రాంతం వెలవెలబోతున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా పరీక్షల సీజన్ కొనసాగుతోంది. ఇంటర్మీడియట్ పరీక్షలు ఇప్పటికే జరుగుతుండగా, రేపటి నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అలాగే పలు కళాశాలల్లో డిగ్రీ పరీక్షలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు చదువుల్లో నిమగ్నమై ఉండటం, తల్లిదండ్రులు కూడా పిల్లలను బయటకు పంపకుండా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల బీచ్‌కు వచ్చే సందర్శకుల సంఖ్య తగ్గిందని స్థానికులు చెబుతున్నారు.సందర్శకుల రాక తగ్గిపోవడంతో బీచ్ పరిసర ప్రాంతాల్లో ఉన్న చిన్న వ్యాపారులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, చాట్ బండ్లు, ఐస్‌క్రీమ్ దుకాణాలు వ్యాపారం లేక ఇబ్బందులు పడుతున్నారు. సాధారణంగా వారాంతాల్లో మంచి వ్యాపారం జరిగే ఈ ప్రాంతంలో ఇప్పుడు కస్టమర్లు లేకపోవడంతో వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పరీక్షలు ముగిసిన తర్వాత మళ్లీ సందర్శకుల రద్దీ పెరిగే అవకాశముందని వ్యాపారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వేసవి సెలవులు ప్రారంభమైన తర్వాత కుటుంబాలతో పాటు యువత పెద్ద సంఖ్యలో బీచ్‌కు వచ్చే అవకాశం ఉందని వారు భావిస్తున్నారు. అప్పటివరకు వ్యాపారం మందగించడం తప్పదని వారు చెబుతున్నారు.

# లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్తగా రూ.300 కోట్ల పెట్టుబడులు: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్, మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి):** అమెరికాకు చెందిన కేంబ్రిడ్జ్ ఐసోటోప్ ల్యాబొరేటరీస్ , స్థానిక కెమ్ తత్వ చిరల్ సొల్యూషన్స్ సంయుక్తంగా అధునాతన తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. ఈ కంపెనీలు వచ్చే మూడేళ్లలో రూ.300 కోట్ల పెట్టుబడి పెడతాయని ఐటి, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు.హైదరాబాద్ జీనోమ్ వ్యాలీ ఫేజ్--4లో ఏర్పాటు కానున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 250 మందికి ఉద్యోగాలు లభిస్తాయని ఆయన తెలిపారు.ఆదివారం నాడు సచివాలయంలో తనతో సమావేశమైన రెండు కంపెనీల సిఇఓ లు పెట్టుబడులకు అంగీకరించారని ఆయన చెప్పారు."లైఫ్ సైన్సెస్, స్పెషాలిటీ కెమికల్స్ రంగాల్లో తెలంగాణ ప్రపంచ స్థాయి కేంద్రంగా ఎదుగుతోంది. కేంబ్రిడ్జ్ ఐసోటోప్ ల్యాబొరేటరీస్, కెమ్ తత్వల భాగస్వామ్యం అంతర్జాతీయ కంపెనీలకు రాష్ట్రంపై ఉన్న ప్రగాఢ విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ పెట్టుబడి ద్వారా అధునాతన కెమిస్ట్రీ, మెటీరియల్స్ రంగాల్లో రాష్ట్ర సామర్థ్యం మరింత పెరుగుతుంది. ఈ అత్యాధునిక తయారీ కేంద్రంలో ఐసోటోప్ లేబుల్డ్ కాంపౌండ్స్ ఉత్పత్తి అవుతాయి. ప్రాజెక్టు పూర్తి అయితే దేశం వీటి దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోగలుగుతుంది. ఔషధ పరిశోధనలు, జీవక్రియపై అధ్యయనాలు, రోగనిర్ధారణ పరీక్షలు, ఆధునిక ఎలక్ట్రానిక్స్, ఆర్గానిక్ ఎలక్ట్రో ల్యూమినిసెంట్ మెటీరియల్స్ , సెమీకండక్టర్ రంగాల్లో ఇవి విస్తృతంగా ఉపయోగపడతాయి.పరిశ్రమకు ఇక్కడ నెలకొని ఉన్న అనుకూల వాతావరణం, నైపుణ్యం కలిగిన శాస్త్రవేత్తలు, అత్యున్నత మౌలిక సదుపాయాలు, మెరుగైన ప్రభుత్వ విధానాల కారణంగా జీనోమ్ వ్యాలీలో పెట్టుబడి పెట్టాలని కంపెనీలు నిర్ణయించుకున్నాయి" అని శ్రీధర్ బాబు వివరించారు.కేంబ్రిడ్జ్ ఐసోటోప్ ల్యాబొరేటరీస్‌తో భాగస్వామ్యం ద్వారా తెలంగాణలో ప్రపంచ స్థాయి తయారీ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయగలమని కెమ్ తత్వ చిరల్ సొల్యూషన్స్ సీఈఓ డా. విశాల్ రాజ్‌పుత్ తెలిపారు. సమావేశంలోకేంబ్రిడ్జ్ ఐసోటోప్ ల్యాబొరేటరీస్ సీఈఓ క్లిఫ్ కాల్డ్‌వెల్, తెలంగాణా లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## బాల బాలికలకు సంస్కృతి సాంప్రదాయాలు మంచి అలవాట్లు నేర్పాలి

**బాలవికాస్ జిల్లా కన్వీనర్ యల్లాప్రగడ సీతాపతి**



**చెరుకుపల్లి మండలం మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక నిధులతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం జరిగిన దేవాలయాల్లో సమరసత బాలవికాస్ కేంద్రాల మాతాజీలకు ఒకరోజు శిక్షణ తరగతి నగరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో జరిగింది. ఈ సందర్భంగా సీతాపతి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులలో చిన్నప్పుడు నుండే దేవుని యెడల భక్తి పెద్దలు ఎడల గౌరవం పెంపొందించుతూ ఆటపాటల ద్వారా చిన్నారులలోని సృజనాత్మక శక్తిని వెలికి తీసే విధంగా చదువు నేర్పుతూ సంస్కృతి సాంప్రదాయాలు మంచి అలవాట్లు నేర్పించాలి అన్నారు. ఏప్రిల్ నెలలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తూ బాల వికాస్ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సంస్కృతి ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ,జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు చింతల మురళీకృష్ణ, యల్లావుల అంకమ్మరావు అన్ని బాలవికాస్ కేంద్రాల మాతాజీ లు కటికాల భార్గవి, బెడిద శ్రీదేవి, జయంపు కమల, వేల్పూరి మాధవి సైకం నిర్మల జ్యోతి ఎం నాగలక్ష్మి పాల్గొన్నారు .

## రామేశ్వరం దండయాత్ర భక్తుడు ఉపేంద్ర దాస్‌కు అల్తాఫ్ బాబా స్వాగతం



**ఇబ్రహీంపట్నం,మార్చి15 (వార్తా ప్రభ ప్రతినిధి):**గంగోత్రి నుంచి రామేశ్వరం వరకు భూమిపై సాష్టాంగ నమస్కారం చేస్తూ దండయాత్ర చేస్తున్న శ్రీ రాముల వారి భక్తుడు ఉపేంద్ర దాస్ ఈరోజు కొండపల్లి గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా షా బుఖారి బాబా ఆస్థాన తరపున సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ యాత్రను లోక కళ్యాణం కోసం చేపట్టిన ఉపేంద్ర దాస్‌కు ఆశీస్సులు అందజేస్తూ, వారి సంకల్పం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.మూడేళ్లుగా కొనసాగుతున్న ఈ కఠోరమైన యాత్ర ఎంతో ఆధ్యాత్మికతతో కూడుకున్నదని, దారి పొడవునా భక్తులు మరియు ప్రజలు ఆయనకు అవసరమైన సేవలు అందించాలని అల్తాఫ్ బాబా కోరారు. అలాగే ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఒక కోరికను తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, భారతదేశంలో అమరావతి రాజధాని నంబర్ వన్ స్థానంలో నిలవాలని ప్రార్థించమని తెలిపారు.ఈ సందర్భంగా ఉపేంద్ర దాస్ మాట్లాడుతూ గంగోత్రి నుంచి రామేశ్వరానికి భూమిపై సాష్టాంగ నమస్కారం చేస్తూ చేస్తున్న ఈ దండయాత్ర ప్రధాన ఉద్దేశం ప్రపంచ శాంతి మరియు లోక కళ్యాణమని పేర్కొన్నారు. భారతదేశంలో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సహా అన్ని మతాల ప్రజలు సోదర భావంతో కలిసికట్టుగా జీవించాలని, దేశంలో శాంతి, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు నెలకొనాలని ప్రార్థిస్తూ తన యాత్రను కొనసాగిస్తున్నానని తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక భక్తులు, గ్రామస్థులు ఉపేంద్ర దాస్‌కు శుభాకాంక్షలు తెలియజేసి ఆయన యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## ముస్తాబాద గ్రామంలో విషాదం.

**టీడీపీ సభ్యుడు పచ్చల దిలీప్‌కు ఘన నివాళులు**



**మచిలీపట్నం, మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గన్నవరం మండలం, ముస్తాబాద గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యుడు పచ్చల దిలీప్ (36) అనారోగ్యం తో నిన్న రాత్రి ముస్తాబాద్ గ్రామంలోని వారి స్వగృహం వద్ద మృతి చెందడం పార్టీ శ్రేణులను తీవ్ర విషాదంలో ముంచింది. చిన్న వయసులోనే పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసిన దిలీప్ మరణం గ్రామానికి, పార్టీ కుటుంబానికి తీరని లోటుగా మారింది.విషయం తెలుసుకున్న గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సోదరులు యార్లగడ్డ సతీష్ బాబు ఈరోజు ఉదయం ముస్తాబాద గ్రామానికి చేరుకుని దిలీప్ భౌతికకాయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన భౌతికకాయంపై తెలుగుదేశం పార్టీ జెండాను ఉంచి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన దిలీప్ సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.



# వ్యక్తిత్వ వికాసం, కెరీర్ అవకాశాలపై ఇందిరా ప్రియదర్శిని కళాశాలలో అంబేద్కర్ యూనివర్సిటీ విద్యార్థులకు అవగాహన

**హైదరాబాద్ : మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, ప్రొ. జి. రామ్ రెడ్డి సెంటర్ ఫర్ రీసెర్చ్ ఉ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో జి. రాంరెడ్డి మెమోరియల్ యాక్టివిటీస్ (గ్రామ)లో భాగంగా మహిళా విద్యార్థుల కోసం ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో "వ్యక్తిత్వ అభివృద్ధి ఉ కెరీర్ అవకాశాలు" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ ప్రొ. జి. పుష్ప చక్రపాణి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని విశ్వవిద్యాలయంలో అనేక సరికొత్త విధానాలను అవలంభిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. వి.సి. ప్రొ. ఘంటా చక్రపాణి మహిళా విద్యాభివృద్ధి, వారి ఆర్థికాభివృద్ధి, స్వావలంబన కోసం ఇటీవల తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు. తమ విశ్వవిద్యాలయం కేవలం డిగ్రీ మంజూరు చేసే సంస్థగా కాకుండా "నైపుణ్య అభివృద్ధికి కేంద్రంగా" ఉండాలనే దూర దృష్టి తో వీసీ నిర్ణయాలు తీసుకుంటున్నట్లు అందులో భాగంగానే మహిళా విద్యార్థినులను పారిశ్రామిక వేత్తలుగా మార్చాలని ఔజు-నఖదీ వంటి సంస్థలతో వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలను కుదుర్చుకున్నట్లు వివరించారు . 'సమత' స్కాలర్‌షిప్‌ను సాధికారత కోసం 'నిపుణ' స్కాలర్‌షిప్‌ను నైపుణ్య ఆధారిత శిక్షణ కోసం ఉపయోగించుకోవాలని ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ రీసెర్చ్ ఉ డెవలప్మెంట్ డైరెక్టర్ ప్రొ. ఇ. సుధా రాణి అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు కలిసి విద్యార్థులను



స్వావలంబన, వృత్తిపరమైన నైపుణ్యం వైపు నడిపించాలని సూచించారు. విద్యార్థులు "ఉన్నతంగా కలలు కనాలని వాటి సాకారం కోసం నిరంతరం శ్రమించాలని" పిలుపునిచ్చారు. విద్యార్థుల అంతిమ లక్ష్యం ఆర్థిక స్వాతంత్ర్యం ద్వారా ఆత్మగౌరవాన్ని పెంపొందించడం, సాంప్రదాయ సామాజిక పాత్రలకు అతీతంగా ప్రత్యేక గుర్తింపును తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న వి-హబ్ సంస్థ "వి ఎనేబుల్ ప్రోగ్రామ్" డైరెక్టర్ అన్నీ విజయ జె కీలకఉపన్యాసం చేశారు. ఆమె మాట్లాడుతూ "వి ఎనేబుల్ ప్రోగ్రామ్: మహిళా విద్యార్థులకు పరిశ్రమతో అనుసంధానం, వ్యక్తిగత పర్యవేక్షణా మార్గదర్శకత్వం, నైపుణ్యం ఆధారిత శిక్షణను అందించే నిర్మాణాత్మక పాత్రను" షవప్ట్రబవి పోషిస్తుందన్నారు. "స్థానిక సమస్యలను" గుర్తించి వాటిని "వ్యాపార పరిష్కారాలు"గా మార్చుకోవాలని మహిళా



విద్యార్థులకు సూచించారు. "సహాయం అడగడానికి వెనుకాడకండి," "మీ ఆర్థిక అవసరాలను అర్థం చేసుకోండి, "మంచి ఉద్దేశ్యంతో ఇతరులతో మాట్లాడండి, గ్లోబల్ రెడినెస్: వి ఎనేబుల్ చొరవ ద్వారా, విద్యార్థులు ఇంటర్న్‌షిప్‌లు మరియు ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వాన్ని పెంచే ప్రత్యక్ష ప్రాజెక్టులలో భాగస్వాములు కావొచ్చని ఆమె వివరించారు. కార్యక్రమంలో గౌరవ అతిథులుగాఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫర్ ఉమెన్ (నాంపల్లి)వాణిజ్య విభాగ విశ్రాంత అధ్యాపకులు ప్రొ. హెచ్. శ్రీనివాస్ రావు పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బట్టీ పట్టడం కంటే "ఆచరణాత్మక జ్ఞానాన్ని" పెంపొందించుకోవాలని సూచించారు. విజయానికి తన "4 ాం" సూత్రాన్ని వివరించారు.

# ఘనంగా ముగిసిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫయింగ్ పోటీలు

## తెలంగాణ క్రీడా రంగానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చిన క్రీడా వేడుక

**హైదరాబాద్, మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హైదరాబాద్ నగరం మరోసారి అంతర్జాతీయ క్రీడా వేదికగా నిలిచింది. నగరంలోని గచ్చిబౌలి హాకీ స్టేడియం వేదికగా నిర్వహించిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫయింగ్ పోటీలు క్రీడా ప్రపంచాన్ని ఆకట్టుకుంటూ విజయవంతంగా ముగిశాయి. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ పోటీలు కేవలం క్రీడలకే పరిమితం కాకుండా, తెలంగాణ ఆతిథ్యం, నిర్వహణ సామర్థ్యం, క్రీడల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ప్రపంచానికి చాటి చెప్పాయి. మార్చి 8న జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై పోటీలను ఘనంగా ప్రారంభించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన క్రీడాకారులు, అధికారులు, ప్రేక్షకులతో స్టేడియం కిక్కిరిసిపోయి పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ప్రారంభ వేడుకలు తెలంగాణ సంస్కృతి, క్రీడా ఉత్సాహం కలగలిపిన ఒక విశేషమైన క్షణంగా నిలిచాయి.

**ప్రపంచ కప్ అర్హత కోసం పోటీ** ఈ క్వాలిఫయింగ్ పోటీలు ప్రపంచ హాకీ క్యాలెండర్‌లో ఎంతో ప్రాముఖ్యత కలిగినవి. ఆగస్టు 14 నుంచి 30 వరకు నేథర్లండ్స్ మరియు బెల్జియం దేశాల్లో జరగబోయే మహిళల హాకీ ప్రపంచ కప్ పోటీలకు అర్హత సాధించేందుకు ఈ మ్యాచ్లు నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో భారత్‌తో పాటు ఆస్ట్రియా , ఇంగ్లాండ్ , ఇటలీ , కొరియా, స్కాట్లాండ్ , ఉరుగ్వే వేల్స్ వంటి దేశాల జట్లు పాల్గొన్నాయి. ప్రతి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతూ ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ప్రపంచంలోని విభిన్న దేశాల ఆటగాళ్లు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ క్రీడా స్ఫూర్తిని ప్రతిబింబించారు.

**అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు** ఈ పోటీల నిర్వహణలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అత్యంత శ్రద్ధతో పని చేసింది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఆధునిక ఆస్ట్రోటర్ఫ్‌ను ఏర్పాటు చేశారు. స్టేడియం పరిసరాలను అంతర్జాతీయ మ్యాచ్‌లకు అనువుగా అభివృద్ధి చేసి, ప్రేక్షకులకు ఉత్తమ వీక్షణ అనుభూతి కలిగించేలా అన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. విదేశీ జట్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భద్రత, వసతి, రవాణా, వైద్య సేవలు వంటి అన్ని అంశాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతి జట్టుకు ప్రత్యేక లైసన్ ఆఫీసర్లను నియమించి



వారి అవసరాలను సమన్వయం చేశారు. హాకీ ఇండియా ప్రతినిధులతో కలిసి ప్రతి అంశాన్ని పర్యవేక్షిస్తూ పోటీల నిర్వహణను విజయవంతం చేశారు. హైదరాబాద్‌కు విచ్చేసిన క్రీడాకారులు, సాంకేతిక నిపుణులు, అధికారులు తెలంగాణ ఆతిథ్యంపై ప్రశంసలు కురిపించారు. నగర ప్రజల ఆత్మీయత, నిర్వహణలో చూపిన నిబద్ధత తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని వారు పేర్కొన్నారు.

**ఉత్సాహంగా పాల్గొన్న రాష్ట్ర నాయకత్వం** ఈ పోటీలకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ మద్దతు అందించింది. ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ముగింపు వేడుకలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ భారత క్రికెటర్ మరియు ప్రజాప్రతినిధి మహమ్మద్ అజహరుద్దీన్ తదితరులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా పెద్ద సంఖ్యలో ఈ పోటీలను వీక్షించారు. ప్రత్యేక ముఖ్య కార్యదర్శులు జయేశ్ రంజన్, సవ్యసాచి ఘోష్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సంస్థల సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్ డీజీపీ శివధర్ రెడ్డి, సమాచార శాఖ కమిషనర్ ప్రియాంక టీజీఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్, సింగరేణి సంస్థల పర్సనల్ ఆఫీసర్ భార్గవ్ పాత్రో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీమతి సృజన తదితరులు హాజరయ్యారు.

**క్రీడా ప్రముఖుల ఆదరణ**ఈ పోటీలకు పలువురు ప్రముఖ క్రీడాకారులు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ట్రిపుల్ ఒలింపియన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత ముకేశ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని యువ క్రీడాకారులను ప్రోత్సహించారు. తెలంగాణకు చెందిన మహిళా క్రీడాకారిణులు నిధి కుల్లర్, ఎండల సౌందర్య, అర్జున అవార్డు గ్రహీతలు ఇషా సింగ్, దీప్తి జీవన్ జీ, అథ్లెట్ సత్తి గీత వంటి క్రీడా ప్రముఖులు ఈ పోటీలకు హాజరయ్యారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు మాజీ హాకీ క్రీడాకారులు కూడా స్టేడియానికి విచ్చేసి మ్యాచ్‌లను వీక్షించారు. ప్రేక్షకులతో కళకళలాడిన స్టేడియంఈ పోటీలకు ప్రేక్షకుల స్పందన విశేషంగా కనిపించింది. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చేపట్టిన విస్తృత ప్రచారం వల్ల యువత పెద్ద సంఖ్యలో స్టేడియానికి తరలి వచ్చారు. హాకీ మ్యాచ్లకు టికెట్లు పెద్దఎత్తున అమ్ముడుపోవడం ఈ క్రీడకు ఉన్న ఆదరణను తెలియజేసింది. ఆన్‌లైన్ టికెట్ వ్యవస్థ ద్వారా ప్రేక్షకులు సులభంగా టికెట్లు కొనుగోలు చేసి మ్యాచ్‌లను వీక్షించారు. మ్యాచ్‌ల మధ్య విరామ సమయంలో నిర్వహించిన లేజర్ షో, సంగీత కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. దీంతో స్టేడియం మొత్తం ఒక క్రీడా ఉత్సవంలా మారింది.

**తెలంగాణ క్రీడా రంగానికి కొత్త మైలురాయి**ఈ పోటీల విజయవంతమైన నిర్వహణకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోనీ బాలాదేవి నేతృత్వంలో స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, హాకీ ఇండియా ప్రతినిధులు మరియు అంతర్జాతీయ హాకీ సమాఖ్య అయిన ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ మధ్య ఉన్న సమన్వయం కీలకంగా నిలిచింది. అంతర్జాతీయ ప్రమాణాలతో పోటీలను నిర్వహించడం ద్వారా తెలంగాణ రాష్ట్రం క్రీడా రంగంలో తన సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ క్రీడా పోటీలకు హైదరాబాద్ కేంద్రంగా మారే అవకాశాలు ఉన్నాయని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు .గచ్చిబౌలిలో జరిగిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫయింగ్ పోటీలు తెలంగాణ క్రీడా చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచాయి. ఈ పోటీల ద్వారా రాష్ట్రం క్రీడల అభివృద్ధికి ఎంత ప్రాధాన్యం ఇస్తోందో ప్రపంచానికి తెలిసింది. క్రీడాకారుల ప్రతిభ, ప్రేక్షకుల ఉత్సాహం, ప్రభుత్వ సహకారంకలిసి ఈ పోటీలను ఒక విశేషమైన క్రీడా పండుగగా మార్చాయి. భవిష్యత్తులో కూడా ఇటువంటి అంతర్జాతీయ పోటీలు హైదరాబాద్‌లో మరింతగా నిర్వహించబడాలని క్రీడాభిమానులు ఆశిస్తున్నారు

# అంగరంగ వైభవంగా వర్కింగ్ జర్నలిస్టుల ఉగాది సంబరాలు

**పాత్రికేయులు సమాజ ప్రగతి సాధకులు**
**పరాభవ నామ సంవత్సరము లో అన్ని మంగళకర రోజులు**
**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**
**మహిళలకు చీరలు పిల్లలకు బహుమతులు.. పంచాంగాలు పంపిణీ.**
**అల్పాహారం నుంచివిందు భోజనాలు వరకు పసందు**



**విశాఖపట్నం, మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సమాజానికి నిరంతరం సేవలందిస్తున్న జర్నలిస్టులు సమాజ ప్రగతి సాధకులని ప్రముఖ పారిశ్రామికవేత్త.. చలమాజీ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మట్టపల్లి విశ్వేశ్వరరావుమట్టపల్లి హనుమంతరావు.. సత్యనారాయణలు కొనియాడారు.. ఆదివారం పూర్ణ మార్కెట్ సమీపంలో ఉన్న క్రాంతి థియేటర్ లో ఏపీ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ ..బ్రాడ్ కాస్ట్.. స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో పరాభవనాముఉగాది సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన అనేక కార్యక్రమాలు పాత్రికేయులు వారి కుటుంబ సభ్యుల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మట్టపల్లి విశ్వేశ్వరరావు మాట్లాడుతూరానున్న పరాభవ నామ సంవత్సర ఉగాది జర్నలిస్టుల కుటుంబాల్లో ఆనందం తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. సమాజానికి నిరంతరం తాజా వార్తలు అందించాలనే ప్రయత్నంలో జర్నలిస్టులు నిత్యం పని ఒత్తిడికి గురి అవుతూ తీరిక లేకుండా ఉంటారని అటువంటి వారికి ఆటవిడుపుగా పండుగలు నిర్వహించడం హర్షనీయ మన్నారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి.. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం




మాదిరిగానే జర్నలిస్టుల కుటుంబాలతో కలసి ఉగాది సంబరాలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, వృద్ధులైన జర్నలిస్టులకు పెన్షన్లు, హెల్త్ కార్డులు, అవసాన దశలో ఉన్న జర్నలిస్టులకు వృద్ధాశ్రమం ఏర్పాటు తదితర దీర్ఘ కాల పెండింగ్ సమస్యల సాధన కొరకు ఫెడరేషన్ తరపున అలుపెరగని పోరాటం చేస్తున్నా మన్నారు. ఇటీవల విజయవాడ నగరంలో రాష్ట్రం లోని జర్నలిస్టులంతా పెద్ద ఎత్తున శాంతియుత ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పెద్దలను కలిశామన్నారు. పెండింగ్ లో ఉన్న సమస్యలకు మంచి పరిష్కారం సాధిస్తామనే నమ్మకం, విశ్వాసం తమకు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎపిడబ్లుజెఎఫ్ విశాఖ నగర అధ్యక్షుడు పి.నారాయణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంఘానికి సుదీర్ఘ కాలం పాటు నాయకత్వం వహిస్తూ జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతుగా కృషి చేయడం ఆనందంగా ఉందన్నారు.

**పరాభవ నామ సంవత్సరంలో అన్ని మంగళకర రోజులు** తొలుత పంచాంగ శ్రవణం చేసిన బ్రహ్మశ్రీ పూడిపెద్ది క్రిష్ణ కిరణ్ శర్మ మాట్లాడుతూ రానున్న పరాభవ నామ సంవత్సరంలో అంత మంగళకరంగా ఉంటుందన్నారు.. గురు శక్తి 12 రాశుల వారికి అనుకూలంగా ఉందని ఏళ్ళ నాటి శని ఉన్న వారికి సైతం జూన్ 21 తర్వాత మరింత మంచి రోజులు వస్తాయన్నారు.. వర్షాలు బాగా కురిసి రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలు ముగిసి శాంతి నెల కొంటుందన్నారు. పేరుకు తగ్గట్లు ఉండదని రానున్న నూతన సంవత్సరం అందరికీ శుభాలు నింపుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో వి.మౌనిక పట్నాయక్ నేతృత్వంలోని నృత్య భారతి డ్యాన్స్ అకాడమీ డ్యాన్స్ కళాకారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. అనంతరం ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోతొలుత పంచాంగ ఆవిష్కరణ చేయగా మహిళలందరికీ చీరలు పంపిణీ చేశారు ..అలాగే పిల్లలకు అందమైన బహుమతులు.. పెద్దవారికి పంచాంగాలు అందజేయడం జరిగింది.. ఈ ఉగాది సంబరాల్లో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు,ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్, ప్రధాన కార్యదర్శి జి., శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు డి.రవికుమార్, పితాని సూర్య ప్రసాద్,ఉపాధ్యక్షులు బి.శివప్రసాద్, ఎన్.రామకృష్ణ,.. కృష్ణ పాత్రో జాయింట్ సెక్రటరీలు రవిశంకర్,మధురవాడ ఆనంద్, నాయుడు,నగేష్ బాబు, పక్కి వేణుగోపాల్, కిషోర్ ..బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కింతాడ మదన్,దేవ త్రినాథ్ ,అంబటి శేషు, ఏపీ స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్, కార్యదర్శి శ్రీనివాసరావు, ఇతర ప్రతినిధులు ఎన్ అరుణ్ భాస్కర్ (హరి), జగన్నాధం, బొబ్బర ప్రసాద్,రాజశేఖర్,కోస్తా మిర్రర్ ప్రసాద్, ఎంవి రాజశేఖర్, నవతరం రవి శంకర్ తో పాటు భారీగా జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# కులమతాలకు అతీతంగా అభివృద్ధి

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**- శివాజీ భవన్ నిర్మాణానికి భూమి పూజ**

**వేములవాడ,: మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ అభివృద్ధిలో కులమతాలకు అతీతంగా సేవలు అందిస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని అయ్యోరు పల్లి సమీపంలో శివాజీ భవన్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో రాజన్న భక్తులకు నిత్యాన్నదానం అందించాలన్న సంకల్పంతో ఆరే క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో శివాజీ భవన్ నిర్మాణం చేపట్టడం సంతోషకరమని అన్నారు. భవన నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పట్టణంలో సుమారు 54 కులాలను గుర్తించి ప్రతి కుల సంఘ భవనానికి రూ.5 లక్షల వరకు నిధులు వెచ్చిస్తూ కులాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా పట్టణంలో అభివృద్ధి జరగాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు.

# ఉగాది సందర్భంగా ఉత్తరాంధ్ర నాటక కళాకారుల యాత్ర

## ప్రముఖ నాటక రచయితకు ఘనస్వాగతం



**విశాఖ పట్నం మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రోలుగుంట మండలం, అంట్లపాలెం గ్రామం లో టైగర్ సింహ నాటకం, రాంపల్లి మండలం రాజ్కోడూరు గ్రామం లో సింహా నాటకం, మాకవారిపాలెం మండలం పైడిపాల గ్రామం లో శ్రీకాకుళం జగత్ కంత్రిలు, కసింకోట మండలం,జమ్మదుల పాలెం లో ఛత్రపతి రౌడీ సింహాలు, నాయుడుపాలెం, సబ్బవరం మండలం లో నువ్వాస్తావని, శ్రీకృష్ణ యాదవ్ యూత్ కొత్తవలస మండలం, ముసలాం గ్రామం లో మగధీర, దేవరపల్లి మండలం, కొత్తపల్లి లో కాలరుద్రుడు, వీరభద్రుడు వెంకయ్యపేట శ్రీకాకుళం మండలం లో గ్రామాల్లో పర్యటించడం జరుగుతుంది. నాటక అభిమానులు, కళాకారులు ఘన స్వాగతం పలుకుతున్నారు. అంట్లపాలెం టు వెంకయ్య పేట15/3/26 శ 22/3/26 మా యువ రచయిత యంగ్ డైనమిక్ రైటర్ టీ తాతారావు యాదవ్ అన్నవరం టు శ్రీకాకుళం నాటక కళాయాత్ర కళాకారుల ఉత్తేజం తేవడానికి కళాకారులను ప్రోత్సహించడానికి నాటక కళా రంగాన్ని అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్న యువ రచయిత అండ్ డైనమిక్ డైరెక్టర్ టీ తాతారావు ఈ యాత్ర సంతోషంగా సఫలీకృతం అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నాటక సమాజం మరియు అభిమాన సంఘం బహు కళాకారుల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ తాతారావు యాదవ్ కోరారు.

# థ్యాంక్యూ...మనమిత్ర

**వాట్సాప్ గవర్నెన్స్‌కు టెన్త్ విద్యార్థుల అపూర్వ ఆదరణ**
**హాయ్ అనగానే విద్యార్థుల చేతలో వాలిన హాల్ టికెట్లు**
**హాల్ టికెట్ల కోసం 3.16 లక్షల హిట్లు**
**2.38 లక్షల మందికి వాట్సాప్ ద్వారా హాల్ టికెట్లు**

**అమరావతి:మార్చి 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌ను పదో తరగతి విద్యార్థులు గణనీయంగా వినియోగించుకుని తమ హాల్ టికెట్లను లక్షల సంఖ్యలో దీని ద్వారా పొందారు. రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా ప్రభుత్వం పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్లను మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ 9552300009 నెంబరు ద్వారా పొందే సదుపాయం కల్పించింది. ఈ సదుపాయాన్ని పదో తరగతి విద్యార్థులు పెద్ద ఎత్తున వినియోగించకుని హాల్ టికెట్లు పొందారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌కు పదో తరగతి విద్యార్థుల నుంచి మొత్తం 3,16,990 హిట్‌లు వచ్చాయి. అలాగే 2,38,728 మంది విద్యార్థులు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా తమ హాల్ టికెట్లను డౌన్‌లోడు చేసుకున్నారు. విద్యాశాఖ లీప్ యాప్ ద్వారా 65,477 మంది హాల్ టికెట్లు డౌన్లోడు చేసుకోగా, అత్యధికంగా ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా 7,53,834 మంది హాల్ టికెట్లు పొందారు.

**విద్యార్థుల్లో పెరిగిన డిజిటల్ స్పృహ** పదో తగరతి పబ్లిక్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల్లో డిజిటల్ స్పృహ పెరిగింది. గతానికంటే భిన్నంగా ఈ సారి విద్యార్థులు లక్షల సంఖ్యలో తమ హాల్ టికెట్లను డిజిటల్ రూపంలో ఆన్‌లైన్, మనమిత్ర, లీప్ యాప్‌ల ద్వారా పొందారు. గతంలో ఎక్కువ మంది నేరుగా పాఠశాలకు వెళ్లి ఫిజికల్‌గా హాల్ టికెట్లు పొందేవారు. ఇప్పుడు ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది.

# జనాభా గణనను సమర్థవంతంగా నిర్వహించాలి: అదనపు కలెక్టర్ విక్టర్




**కామారెడ్డి,మార్చ్ 15.(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ మరియు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఐఏఎస్ ఆదేశాలమేరకు 2026సెన్సస్--2027కు సంబంధించిన దశ--1 గృహ జాబితా,గృహ గణన కార్యక్రమం నిర్వహణకు సంబంధించి జిల్లా స్థాయి/సబ్ డివిజన్ స్థాయి/ఛార్జ్ స్థాయి అధికారులకు ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ విక్టర్ ఆధ్వర్యం లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా గృహ జాబితా, గృహ గణన కార్యక్రమం 2026 మే 11 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్యూమరేటర్లు , సూపర్‌వైజర్ల కు శిక్షణ సందర్భంగా జిల్లా/ఉపజిల్లా అధికారులు, ఛార్జ్ అధికారులు, ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు , ఫీల్డ్ ట్రైనర్లు వంటి జనాభా గణన 2027 విధులకు కేటాయించిన అధికారులకు ముందస్తుగా శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని జిల్లా ,సబ్-డివిజనల్ అధికారులు, ఛార్జ్ అధికారులకు లెవల్--1 శిక్షణా కార్యక్రమం 15.03.2026 నుండి 17.03.2026 వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ శిక్షణ కార్యక్రమం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో 3 రోజులపాటు 15 నుండి 17 వరకు ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అదనపు జిల్లా సెన్సస్ అధికారి, సబ్-డివిజనల్ జిల్లా సెన్సస్ అధికారులు, ఛార్జ్ సెన్సస్ అధికారులు , అదనపు ఛార్జ్ సెన్సస్ అధికారులుగా నియమించబడిన అధికారులు ఈ శిక్షణలో దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనాభా లెక్కల గణన ప్రక్రియ ను సమర్ధవంతంగా నిర్వహించాలని, ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు , మౌలిక వసతుల ప్రణాళికలను ఖచ్చితమైన జనగణన గణాంకాలు పునాదిగా ఉంటాయని తెలిపారు. జనాభా గణన ను సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 33 అంశాలపై సమగ్ర సమాచారం సేకరించబడుతుందని మొదటి దశలో గృహాలు, భవనాలు, కుటుంబ వివరాలు, రెండో దశలో వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తారని తెలిపారు. అధికారులు, ఎన్యూమరేటర్లు సమన్వయంతో పనిచేసి నిర్ణీత కాలపరిమితి లో జనాభా గణన ను పూర్తి చేయాలని ఆయన సూచించారు.

# పీ4తో పేదరికం నుంచి పురోగతి వైపు..

● జిల్లాలో విజయవంతంగా పీ4 కార్యక్రమం అమలు ● రెడ్ క్రాస్ జిల్లా శాఖ భాగస్వామ్యం భేష్ ● ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ,మార్చి 15 (వార్తాప్రభ) :** జిల్లాలో పీ4 కార్యక్రమం విజయవంతంగా అమలవుతోందని.. మార్గదర్శుల చేయూతతో బంగారు కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నిండుతున్నాయని, ఇంత మంచి కార్యక్రమానికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) జిల్లా శాఖ అందిస్తున్న భాగస్వామ్యం గొప్పదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఆదివారం విజయవాడ గాంధీనగర్‌లోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ కార్యాలయంలో పీ4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శుల సహకారంతో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంతో పాటు భవనంలో కొత్తగా ఏర్పాటు చేసిన లిఫ్ట్‌ను కలెక్టర్ లక్ష్మీశ.. ప్రముఖ పారిశ్రామికవేత్త చల్లా రాజేంద్రప్రసాద్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ కె. మధుమూర్తి, అడ్వాన్స్ ఆక్వా బయోటెక్నాలజీస్ ఛైర్మన్ డా. పి.శ్రీనివాసులు, ఐఆర్‌సీఎస్ రాష్ట్ర శాఖ ఛైర్మన్ వైడీ రామారావు, జిల్లా శాఖ ఛైర్మన్ డా. జి.సమరం తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పీ4తో సహా వివిధ సేవా కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో జిల్లా కమిటీ విశేష కృషిచేస్తోందన్నారు. గౌరవ సీఎం పిలుపుతో వివిధ రంగాల్లోని ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, సేవాతత్పరులు పెద్దఎత్తున ముందుకు వస్తున్నారన్నారు. జిల్లాలో దాదాపు 78 వేల బంగారు కుటుంబాలు ఉన్నాయని.. అయిదువేల మంది మార్గదర్శులు రిజిస్టర్ అయ్యారని తెలిపారు. మార్గదర్శులు అందించే సహకారంతో వస్తున్న ఫలితాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ మరింత ముందడుగు వేసేలా చొరవచూపుతున్నట్లు తెలిపారు ప్రముఖ పారిశ్రామికవేత్త చల్లా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సేవాభావంతో ఆపన్నులకు అభయహస్తం అందిస్తూ ముందుకు సాగుతున్న రెడ్ క్రాస్ సొసైటీ ఏ కార్యక్రమం చేపట్టినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రొఫెసర్ కె.మధుమూర్తి మాట్లాడుతూ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ అందిస్తున్న సేవలు అనేక మందికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ఇప్పటికే వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ కళాశాల విద్యార్థులను కూడా కార్యక్రమాల్లో పెద్దఎత్తున భాగస్వాములను చేయాలన్నారు. అడ్వాన్స్ ఆక్వా బయోటెక్నాలజీస్ ఛైర్మన్ డా. పి.శ్రీనివాసులు మాట్లాడుతూ రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ చేస్తున్న సేవలను స్వయంగా చూశానని, ఈ కార్యక్రమంలో తనవంతు సహాయం అందించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ ఛైర్మన్ వైడీ రామారావు, వైస్ ఛైర్మన్ పి.రామచంద్రరాజు, జిల్లా ఛైర్మన్ డా. జి.సమరం తదితరులు రెడ్‌క్రాస్ సేవలను, భవిష్యత్తు కార్యాచరణను వివరించారు. పీ4 కార్యక్రమం ద్వారా ఎన్నో పేద కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా శాఖ వైస్‌ఛైర్మన్ డా. వెలగా జోషి, సెక్రటరీ ఇ.చిట్టిబాబు సభ్యులు బలరాం, జయరాజు, భాష్యం జోషి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కు జేజిఎం సంఘం వారు ప్యాడ్లు, పెన్నులు, స్కేల్స్ పంపిణీ





**పెనుగంచిప్రోలు,మార్చి 15 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లోని పడమర బజారు లో వున్న జేజిఎం మందిరంలో సోమవారం జరగబోతున్న పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు జేజీఎం సంఘం తరపున పాస్టర్ జోసఫ్ పాల్ ఆధ్వర్యంలో మరియు సంఘం తరపున 10వ తరగతి విద్యార్థులకు ప్యాట్స్, పెన్నులు, స్కేలు 30 మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. మరియు ఆ విద్యార్థులందరూ పరీక్షలు మంచిగా రాయాలని జేజిఎం సంఘం తరపున ప్రత్యేక ప్రార్థనలు చేయటం జరిగింది . ఈ కార్యక్రమంలో పాస్టర్ జోసెఫ్ పాల్, జొన్నలగడ్డ చిన్న గోపాల రావు, మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు...

## లక్ష్మీ సౌభాగ్యవతి భువన శ్రీ కి ఆశీస్సులు అందించిన సీనియర్ టిడిపి నాయకులు నెక్కలపు



**విస్సన్నపేట,మార్చి 15 (వార్తాప్రభ) :** స్థానిక మండల టిడిపి సీనియర్ లీడర్ నెక్కలపు శ్రీనివాసరావు (ఎన్ ఎస్ టి వి ప్రసాద్ ) చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి భువనశ్రీ ఓణీల కార్యక్రమానికి హాజరై తమ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా బిజెపి నాయకులు ఎన్ చౌదరి, రాము, అప్పారావు పాల్గొన్నారు.

## అన్నదానం కు రూ.51 వేల 116/ విరాళం



**పెనుగంచిప్రోలు, మార్చి 15 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం లో జరుగు అన్నదానం కు పశ్చిమగోదావరి జిల్లా ద్వారకా తిరుమల కు చెందిన పద్మనాభుని రాజరాజేశ్వరి మారుతీ సతీష్ కుమార్ దంపతులు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి నిత్య అన్నదాన ప్రసాదవితరణకొరకు 51,116/ రూపాయలు శ్రీయుత డిప్యూటీ కమిషనర్, ఆలయ ఈ.ఓ బి. మహేశ్వర రెడ్డి,ఉత్సవ కమిటీ మాజీ ఛైర్మన్ చుంచు రమేష్ బాబు కు అందచేసారు.

# ఉచిత విద్యుత్ ను నాయీబ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలి

## రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం



**నందిగామ,మార్చి 15 (వార్తాప్రభ) :** ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 22 నెలల పాలనలో నాయీబ్రాహ్మణుల సంక్షేమం,అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, ఇందులో భాగంగానే సెలూన్ షాపులకు 150 యూనిట్లు ఉచిత విద్యుత్ను 200 యూనిట్లకు పెంచుతూ ఆదేశాలు జారీ చేసిందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం తెలిపారు. ఆదివారం కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం పట్టణంలో విస్తృతంగా పర్యటించారు.పట్టణంలోనీ సెలూన్ షాపులను సందర్శించి 200 యూనిట్లు ఉచితం విద్యుత్ అమలవుతున్న తీరును పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అధోగతిపాలైందని చెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అప్పుల ఊబిలో చిక్కుకున్న రాష్ట్రాన్ని ప్రగతి వైపు పరుగులు పెట్టిస్తూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతుందని తెలియజేశారు. ఇందులో భాగంగా ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. 2026- 27 బడ్జెట్లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయించడం జరిగిందని తెలియజేశారు. గత బడ్జెట్లో కన్నా ఈ ఏడాది నిధులు శాతం పెంచడం హర్షిణీయమన్నారు. వీటిని చూసి ఓర్వలేక వైసీపీ నేతలు అసత్యాలను ప్రచారం చేస్తూ తమ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల సెలూన్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు దేవాలయాల పాలక మండళ్లలో నాయీ బ్రాహ్మణులకు ఒకరికి అవకాశం కల్పించడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. అంతేకాకుండా దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణులకు రూ. 25 వేలు వేతనం ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ నేపథ్యంలోనే కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి కి ఆదరణ 3 కింద అధునాతన పరికరాలను త్వరలో అందించనుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సురవరపు నాగరాజు, పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు రాయల శ్రీనివాసరావు, బట్లూరి రమేష్, దాసు జయరాం, వినుకొల్లు నరసింహారావు, మానుగోటి శివ, ఎం వెంకట్రావు తదితర నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్





**హనుమాన్ జంక్షన్,మార్చి 15 (వార్తాప్రభ) :** మత సామరస్యానికి రంజాన్ ప్రతీకగా పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్ కుమార్ అన్నారు. బిన్నత్వంలో ఏకత్వానికి పేరైన భారత దేశం లో అన్ని మతాలకు సముచిత గౌరవం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ తమ మతాన్ని గౌరవించుకుంటూ,ఇతర మతాలను గౌరవించే అద్భుతమైన సంప్రదాయం నెలకొనడం గొప్ప విషయం అన్నారు. ఆదివారం సాయంత్రం బొమ్ములూరు లోని తన Inc 1947 లెదర్ ఇండస్ట్రీ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరికీ స్వయంగా హలీమ్, అల్పాహారం అందించారు. కార్యక్రమానికి విచ్చేసిన పలువురు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఇఫ్తార్ విందు నిర్వహిస్తూ మత సామరస్యాని చాటుతున్న పుట్టగుంట సతీష్ కుమార్ అభినందనీయులు అని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.యువ పారిశ్రామిక వేత్త పుట్టగుంట ఆతీష్ ,ఫ్యాక్టరీ ప్రతినిదులు వేజెండ్ల ప్రతాప్, గోగినేని శ్రీధర్ లింగం స్వామి వెంకట్, లయన్స్ క్లబ్ ప్రతినిదులు నందిగం స్వామి, తాడి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఎలైట్ ఆధ్వర్యంలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం



**కాకినాడ,మార్చి 15 (వార్తాప్రభ) :** ప్రజలకు స్వచ్ఛమైన సురక్షితమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ కాకినాడ ఎలైట్ ఆధ్వర్యంలో స్థానిక జగన్నాధపురం వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఆటోమేటిక్ ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ వాటర్ ప్లాంట్‌ను వెంకట దుర్గ శారీ మందిర్ అధినేత వింజమూరి వెంకట సుబ్బారావు, రాధా మాధవి దాతృత్వంగా అందించగా, సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు చేతులమీదుగా ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ డిస్ట్రిక్ట్ 316-బి డిస్ట్రిక్ట్ గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌరవ అతిథులుగా చిట్నీడి శ్రీనివాస్, పి. ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్ట్ ఛైర్మన్‌గా ఎం.ఎస్.ఆర్.వి. సత్యనారాయణ వ్యవహరించారు. లయన్స్ క్లబ్ కాకినాడ ఎలైట్ అధ్యక్షుడు కె. రవీంద్రనాథ్, కార్యదర్శి వడ్డాది వి. ఆదిత్య, ట్రెజర్ శర్మల ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ.వి.వి. ఈశ్వర్ కుమార్, మాటూరి మంగతాయారు, అనిల్ కుమార్, బి.వి.ఎన్. రెడ్డి, కొడూరి రంగారావు, డా. జి. శ్రీరాములు, వెలూరి సూర్యనారాయణ, ముంజులూరి విశ్వేశ్వరరావు, లింగమల్లు కృష్ణమూర్తి, దాసరి తిరుమలరావు, గ్రంధి వెంకటేశ్వరరావు, డా. పి.ఎస్. శర్మ, క్లబ్ సభ్యులు కటకం శ్రీనివాస్, రాఘవరావు, ఎన్.వి.వి. సుబ్రహ్మణ్యం, బడే గోవిందరావు పాల్గొన్నారు..

## ఘనంగా మాజీ ఐఎస్ఎఫ్ కాకోల్లు బస్మకరరావు పుట్టినరోజు వేడుకలు



**గుడివాడ,మార్చి 15 (వార్తాప్రభ) :**మాజీ ఐఎఫ్ఎస్ కాకోల్లు బస్మకరరావు పుట్టినరోజు వేడుకలు శనివారం రాత్రి పట్టణంలో ఆయన అభిమానల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత అయన స్వగృహానికి పట్టణ ప్రముఖులు వెళ్ళి కాకోల్లుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. దళిత సంఘాలు, కాపు సేవా సంఘం, చిరజీవి ఫాన్స్ అసోసియేషనల్ల అధ్వర్యంలో పలు సేవ కార్యక్రమలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత, కాపు, అర్యవైశ్య, సర్పంచ్‌లు. వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# అభిమానుల కోరిక తీర్చిన ఎన్నారై గిరిబాబు



**విస్సన్నపేట,మార్చి 15 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో టిడిపి గెలుపుకు అత్యధిక ఓట్లు సాధించేందుకు సేవే లక్ష్యంగా లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టిన ఎన్ఆర్ఐ గిరిబాబు అభిమానుల కోరిక చేర్చడంతో సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరిన్ని వివరాలలోకి వెళితే ఒక ఫంక్షన్ కార్యక్రమంలో టిడిపి అభిమానులు కోరిక మేరకు వారితో పాటు పాటకు అనుగుణంగా నృత్యం చేయడం జరిగింది. ఆ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ఆశ్చర్యానికి గురయ్యారు.

## వైసిపి జిల్లా నాయి బ్రహ్మణ విభాగం అధ్యక్షుడిగా రావులకోల్లు



**గుడివాడ,మార్చి 15 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గానికి చెందిన రావులకొల్లు వెంకటమల్లేశ్వరరావును వైసిపి కృష్ణాజిల్లా నాయి బ్రాహ్మణ విభాగం అధ్యక్షులుగా రాష్ట్ర నాయకత్వం నిమించినట్లు రావులకోల్లు వెంకటమల్లేశ్వరరావు అదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పిరెడ్డికి, కృష్ణాజిల్లా వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు మాజీ మంత్రి పేర్ని వెంకటరామయ్య(నాని)కి, మాజీమంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు(నాని)కి, రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్‌కు పత్రేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర నాయకత్వం నాపై నమ్మకంతో జిల్లా నాయి బ్రాహ్మణ విభాగం కృష్ణాజిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ నా బాధ్యతలను నిర్వర్తించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, తర ప్రకటనలో పేర్కొన్నారు.

# నేటి నుండే ఉన్నత చదు వులకు తొలిమెట్టైన పదో తరగతి పరీక్షలు ప్రారంభం: జిల్లా కలెక్టరు ఆర్.మహేష్



**అమలాపురం,మార్చి 15 (వార్తాప్రభ) :** పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పబ్లిక్ పరీక్షల పట్ల భయాందోళనలను విడనాడి విజేతలుగా నిలవాలని జిల్లా కలెక్టరు ఆర్ మహేష్ కుమార్ ఆల్ ది బెస్టు శుభా కాంక్షలు తెలిపారు. 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు విద్యార్థిని విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్య మైన ఘట్టమని. ఈ సమయంలో భయాందోళనలకు లోనవ్వడం సహజమని అయితే సరైన ప్రణాళికతో ఒత్తిడిని అధిగమించి మంచి మార్కులు సాధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఎంతోమంది ఉన్నత స్థానాలకు ఎదిగారని అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని కష్టమైనా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు చేరుకో వాలని సమాజంలో మంచి పేరు తెచ్చుకుని స్థిరప డాలనే ఆశతో ఎంతోమంది తల్లిదండ్రులు కష్టపడి చది విస్తున్నారన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు పెట్టు కున్న నమ్మకాన్ని రెట్టింపు చేసేలా ఫలితాలు సాధిం చాలన్నారు. విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది పదవ తరగతి పరీక్షలేనని తర్వాత ఈ పరీక్షలు పాస్ అయితే ఉన్నత చదువులు చదివేందుకు మార్గం సుగమం అవుతుంద న్నారు. ఈనెల 16 నుండి ఏప్రిల్ ఒకటి వరకు నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో జిల్లావ్యాప్తంగా 19,310 విద్యార్థులకు 108 పరీక్షా కేంద్రాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. విద్యా ర్థులలో భయాందోళనలను పోగొట్టేందుకు ప్రణాళి కాబద్ధమైన ప్రిపరేషన్ ఉండాలని అన్ని సబ్జె క్టులకు సమాన ప్రాధాన్యత ఇస్తూ ఒక చదువుల ప్రణాళికను సిద్ధం చేసు కోవాలన్నారు. కష్టమైన సబ్జెక్టులకు ఎక్కువ సమయం కేటాయించా లన్నారు చదివేటప్పుడు ముఖ్యాంశాలను ఒక దగ్గర రాసుకోవడం వల్ల రివిజన్ సమయంలో సులభంగా ఉంటుందన్నారు. పరీక్షల సమయంలో రాత్రంతా మేల్కొని చదవడం కంటే, కనీసం 6 గంటలు నిద్ర అవసరమని. దీనివల్ల మెదడు చురుగ్గా పనిచే స్తుంద న్నారు. జంక్ ఫుడ్ మానేసి. పండ్లు, ఆకుకూరలు తగినంత నీరు తీసుకోవాలన్నారు. నేను బాగా రాయ గలననే ఆత్మవిశ్వాసాన్ని పెంచు కొని. ఫలితం గురించి ఆలోచించకుండా కేవలం చదవడం పైనే దృష్టి పెట్టాలన్నారు. నిరంత రాయంగా గంటల తరబడి చదవ కుండా, మధ్య మధ్యలో విరామం తీసుకోవాల న్నారు గత కొన్ని సంవత్సరాల ప్రశ్న పత్రాలను ప్రాక్టీస్ చేయడం వల్ల పరీక్షా విధానంపై అవగాహన పెరిగి, సమయపాలన అలవడుతుందన్నారు తల్లి దండ్రుల పిల్లలపై అతిగా ఒత్తిడి తీసుకురావద్దనీ అన్నారు. వారిని ఇతర విద్యార్థులతో పోల్చకుండా, వారికి ధైర్యాన్ని నింపాలన్నారు. ఇంట్లో ప్రశాంతమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలనీ పరీక్షలు మేధస్సుకు ఒక పరీక్షమాత్రమేననిఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయా లన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు అనగానే భయపడాల్సిన అవసరం లేదని ఇది మీ విజ్ఞానాన్ని ప్రదర్శించే ఒక చక్కని అవకాశం మాత్రమేనన్నారు. విద్యార్థుల భవి ష్యత్తుకు పరీక్షలు పునాది రాళ్లు వంటివనీ పరీక్షలను ఒక సవాలుగా స్వీకరించి, ఆత్మ విశ్వాసంతో ఎదు ర్కోవాలని ఆయన విద్యార్థులను ఆశీర్వ దించారు. పరీక్షా పేపర్ చూడగానే కంగారు పడకుండా, ప్రశాం తంగా చదివి తెలిసిన సమా ధానాలను ముందుగా స్పష్టంగా రాయాలన్నారు క్రమశిక్షణతో కూడిన ప్రిపరేషన్ కలిగి సమయా న్ని వృథా చేయకుండా, ప్రతి నిమిషాన్ని సద్విని యోగం చేసుకోవాల న్నారు. ముఖ్యమైన అంశాలను పదే పదే రివిజన్ చేయాలన్నారు. విద్యార్థులు ఎంతో ప్రతిభా వంతులుగా పట్టుదల, కష్టపడే తత్వంతో కోనసీమ జిల్లాను రాష్ట్రం లోనే ప్రథమ స్థానంలో నిలబెట్టాలన్నారు. మీ వెనుక మీ తల్లిదండ్రులు, మీ ఉపాధ్యాయులు, జిల్లా యంత్రాంగం అండగా ఉంటుంద నీ.కృషి ఉంటే మనుషులు ఋషులవుతారన్నారు. పట్టుదల ఉంటే విజయం మీ సొంతమవుతుందన్నారు. పరీక్షలు రాసే ప్రతి విద్యా ర్థికి ఆయన శు భాకాంక్షలు తెలిపారు. ధైర్యంగా పరీక్షలు రాయండి మన జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో మారు మోగేలా చేయా లంటూ ఆల్ ది బెస్ట్ చెప్పారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయం - కవులూరు జి.కొండూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

### టెండరు ప్రకటన

తేది. 16-03-2026

ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, కవులూరు గ్రామ పంచాయితీ నందు ఈ దిగువ నుదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు అనగా ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది. 26-03-2026 మధ్యాహ్నం 12.00 గంటల వరకు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయము పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ. సంఖ్య | పని పేరు | కాలము | టెండరు ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుధ్య పనులు - 05 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 5x500/- |
| 2) | ట్యాంకు ఆపరేటర్ - 02 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 2x500/- |
| 3) | వీధి దీపముల రిపేరు (ఎలక్ట్రీషియన్) - 01 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 1x500/- |

నోట్ :-

1. గతంలో గ్రామ పంచాయితీలో పని చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడును.
2. పంచాయితీ నిధులు నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- కొండా మరియమ్మ
సర్పంచ్
గ్రామ పంచాయతీ, కవులూరు
జి.కొండూరు మండలం.

సం/- ఎం.సరోజబాయి
కార్యదర్శి
గ్రామ పంచాయతీ, కవులూరు
జి.కొండూరు మండలం.

## కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి - సోలా రాఘవ రాజు




**జి.కొండూరు,మార్చి 15 (వార్తాప్రభ) :** కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులర్ చేసి పెన్షన్ సౌకర్యం కల్పించాలని పిఆర్టియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోలా రాఘవ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటం,వివిధ రూపాల లో రెప్రజెంటేషన్లు అనంతరం 1998 మినిమం టైం స్కేల్ (ఎం టి ఎస్) కాంట్రాక్టు ఉపాధ్యాయు లుగా ప్రభుత్వం వారికి ఉద్యోగాలు ఇచ్చిందనీ, అయితే వీరు సంవత్సరానికి 11 నెలలు మాత్రమే పని చేయాల్సి ఉంటుందని, మిగతా నెలకు జీతం ఉండదన్నారు. మరోవైపు ఎంటీఎస్ ఉపాధ్యాయులలో చాలామంది ఉద్యోగ విరమణకు దగ్గర పడ్డారని ఈ క్రమంలో వారికి రిటైర్మెంట్ వయస్సు మిగతా ఉద్యోగుల మాదిరిగానే 62 సంవత్సరాలకు పెంచాలని, అలాగే 12 నెలలు జీతాలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎంటీఎస్ టీచర్ల జీతం నెలకు రూ. 32,600 లు మాత్రమేనని, ఈ జీతంతో ఎలా బ్రతుకుతారని సోలా రాఘవరాజు ప్రశ్నించారు. మండలంలో ప్రతిరోజు ఏ పాఠశాల కు వెళ్లి విధులు నిర్వహించవలసి వద్దు లేదు. ఇది వారికి మనఃశాంతి లేని ఉద్యోగంగా మారిందన్నారు. ఇలా కాకుండా ఎంటీఎస్ టీచర్ల ను సాటి ఉపాధ్యాయులతో సమానంగా చూడాలని, పర్మినెంట్ గా ఒక స్కూల్ కి కేటాయించాల్సిందిగా కోరారు. రాష్ట్ర సర్కారు ఇప్పటికైనా మా ఈ డిమాండ్స్ ను నెరవేర్చాలని రాఘవ రాజు కోరారు.

## అమరావతిలో అమరజీవి భారీ విగ్రహం

- 58 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు
- రేపు పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి,మార్చి 15 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం అమరావతి, విజయవాడలో పర్యటించను న్నారు. ఈ పర్యటనలో భాగంగా తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక అయిన అమరజీవి పొట్టి శ్రీరాములు భారీ విగ్రహావిష్కరణ, మరోవైపు రంజాన్ పవిత్రతను చాటుతూ ముస్లిం సోదరులకు ప్రభుత్వం తరపున ఇచ్చే ఇఫ్తార్ విందులో సీఎం పాల్గొననున్నారు. ఉదయం 11:15 గంటలకు అమరావతిలో శాఖమూరు పార్కు వద్ద ఏర్పాటు చేసిన 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారు. అమరజీవి త్యాగానికి స్ఫూర్తిగా ఈ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని రూ.150 కోట్ల అంచనా వ్యయంతో తలపెట్టిన ఈ ప్రాజెక్టులో భాగంగా 6.80 ఎకరాల స్థలంలో మొదటి దశ పనులు పూర్తి అయ్యాయి. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కేవలం 6 నెలల్లోనే రికార్డు స్థాయిలో పనులు చేపట్టి 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. ఈ విగ్రహం కోసం 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ స్ట్రక్చర్‌ను ఉపయోగించారు. రెండో దశలో ఇక్కడ మ్యూజియం, ఫోటో గ్యాలరీ, ఆడిటోరియం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను నిర్మించనున్నారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 58 రోజుల పాటు పోరాడిన శ్రీరాములు త్యాగాన్ని చాటిచెప్పేలా ఈ స్మృతీవనాన్ని తీర్చిదిద్దనున్నారు.



ఆస్తి, నీటి పన్ను వసూళ్ల కార్యక్రమంలో భాగం గా ఆదివారం జి.కొండూరు మండలంలోని కుంటముక్కల గ్రామంలో పర్యటించిన ఎన్టీఆర్ జిల్లా గ్రామ పంచాయతీ అధికారి లావణ్య కుమారి. ఆ గ్రామ పంచాయితీ కార్యదర్శి కొమరగిరి పులి గంగాధర్ తో కలిసి గ్రామంలో డోర్ టు డోర్ తిరిగి ఇంటి పన్ను వసూళ్లలో పాల్గొన్న డిజిపివో లావణ్య కుమారి.
-జి.కొండూరు,మార్చి 15 (వార్తాప్రభ) :

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ కు ఘన స్వాగతం పలికిన మాజీ డిప్యూటీ మేయర్ సత్యం







**విజయవాడ,మార్చి 15 (వార్తాప్రభ) :** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ విజయవాడ పర్యటనలో భాగంగా ఆదివారం స్థానిక గుణదల, ఏలూరు రోడ్ లో హయత్ హోటల్ దగ్గర అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, మాజీ డిప్యూటీ మేయర్ వేంకట సత్యనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి భారీ గజామాల వేసి సత్కరించిన అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్. ఈ కార్యక్రమంలో యువ నాయకులు వెంకట చరణ్ తేజ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింక నారాయణ యాదవ్, యూత్ అధ్యక్షులు ఆలా అనంతరామయ్య యాదవ్, యూత్ జనరల్ సెక్రటరీ దుగ్గని సూర్య యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తోకల రామకృష్ణ యాదవ్, ఉపాధ్యక్షులు అల్లు రమణా రావు యాదవ్, కోశాధికారి యర్రాకుల శ్రీనివాసరావు యాదవ్, జనరల్ సెక్రటరీ బొడ్డు పైడిరాజు యాదవ్, ప్రచార కమిటీ అధ్యక్షుడు జంగాల సింగరయ్య యాదవ్, పల్నాడు జిల్లా యూత్ అధ్యక్షుడు జక్కుల కృష్ణ యాదవ్,రామవరప్పాడు సర్పంచ్ వరి శ్రీదేవి యాదవ్,రామవరప్పాడు పి ఏ సి ఎస్ అధ్యక్షులు గోగం బాల కోటేశ్వర రావు యాదవ్, కార్పొరేటర్లు వియ్యపు అమర్నాథ్, ఇసరపు దేవి రాజా రమేష్, అయితా కిషోర్ యాదవ్, బోను ఉదయ్ యాదవ్, ముత్యాలమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బుర్ర వెంకన్న యాదవ్, సెక్రటరీ బింగి యాదయ్య యాదవ్, వైస్ ప్రెసిడెంట్ జటన్గి సైదులు యాదవ్, నారబోయిన పాపారావు యాదవ్, వరే వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులను రోడ్లపైకి వదలొద్దు-ఎస్ఐ సతీష్ కుమార్

ఆటో ద్వారా మైక్ ప్రచారాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ






**జి.కొండూరు,మార్చి 15 (వార్తాప్రభ) :** గ్రామాలలో రైతులు తమ పశు వుల ను రోడ్లపైకి వదలొద్దని స్థానిక ఎస్ఐ సతీష్ కుమార్ ఆదివారం మండల వ్యాప్తంగా ఆటో ద్వారా మైక్ ప్రచారం నిర్వహించారు. రైతులు తమ పశువులను రోడ్లపైకి వదలడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని. ఎవరైనా రైతులు నిర్లక్ష్యంగా తమ పశువులను రోడ్లపైకి వదిలినట్లయితే అటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

**రోడ్డు ప్రమాదాల నివారణకు బారికేడ్లు ఏర్పాటు:** జాతీయ, రాష్ట్ర రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణకు రేడియం స్టిక్కర్లతో ఉన్న బారికేడ్లు సిద్ధం చేసినట్లు ఎస్ఐ కె.సతీష్ కుమార్ ఆదివారం తెలిపారు. తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి అక్కడ ఈ బారికేడ్లు ను ఏర్పాటు చేస్తున్నామని, దీంతో బ్లాక్ స్పాట్స్ వద్ద ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఢీకొనకుండా నిరోధిస్తాయన్నారు. ముఖ్యంగా ప్రమాదకరమైన మలుపులు, మరియు హైవేలపై ఈ బారికేడ్లు ఏర్పాటు చేయడం వల్ల వాహనాలు అదుపు తప్పినా, పక్కకు పడిపోకుండా లేదా వేరే వాహనాలను ఢీకొట్టకుండా ఉంటాయన్నారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం-సీఐ కొత్తూరు కిషోర్ బాబు

- రౌడీషీటర్లు,క్రైమ్ సస్పెక్టులు, లా అండ్ ఆర్డర్ సస్పెక్టుల కు కౌన్సెలింగ్ ఇచ్చిన కిషోర్ బాబు





**మైలవరం,మార్చి 15 (వార్తాప్రభ) :** శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కొత్తూరు కిషోర్ బాబు రౌడీషీటర్ల ను హెచ్చరించారు. మైలవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, క్రైమ్ సస్పెక్టులు మరియు లా అండ్ ఆర్డర్ సస్పెక్టులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి సీఐ కౌన్సెలింగ్ నిర్వహించా రు. భవిష్యత్తులో ఎటువంటి నేరాలకు పాల్పడినా, గొడవలు సృష్టించినా కఠిన చర్యలు తప్పవని అన్నారు. చిన్న తప్పిదం జరిగినా సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే పీడీ చట్టం (గూండా యాక్ట్) అమలు చేసి జైలుకు పంపించబడతారని స్పష్టంచేశారు. శాంతి భద్రతలను కాపాడేందుకు మరియు నేరాలను నివారించేందుకు పోలీస్ శాఖ ఇలాంటి చర్యలను నిరంతరం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఎస్ఐ సుధాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేయండి -డి పి వొ లావణ్య

- మైలవరం పట్టణంలో ఆస్తి, నీటి పన్ను వసూళ్లలో పాల్గొన్న డిపివొ లావణ్య





**మైలవరం,మార్చి 15 (వార్తాప్రభ) :** ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలని ఎన్టీఆర్ జిల్లా పంచాయితీ అధికారి లావణ్య కుమారి అధికారులకు సూచించారు. మైలవరం పంచాయతీ కార్యాలయాన్ని ఆదివారం లావణ్య కుమారి సందర్శించి ఆస్తి, నీటి పన్ను వసూళ్లపై పంచాయితీ ఈవో రఫీ తో చర్చించారు. మైలవరం పంచాయతీ పరిధిలో 80 శాతం ఆస్తి,నీటి పన్ను వసూలు చేయడం జరిగిందని, గ్రామ పంచాయతీ,గ్రామ సచివాలయం సిబ్బంది కలిసి మొత్తం 12 బృందా లుగా విడిపోయి ఇంటి పన్ను వసూలు చేస్తున్నట్లు రఫీ డిపివొ కు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైలవరం పట్టణంలో నూటికి నూరుశాతం ఇంటి పన్ను వసూళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు డోర్ టూ డోర్ వెళ్లి ప్రాపర్టీ, వాటర్ టాక్స్ వసూళ్లు చేయాలన్నారు. వసూళ్లలో ప్రతి రోజు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. ముఖ్యంగా మొండి బకాయిలపై దృష్టి పెట్టాలని సూచించారు. నోటీసులు జారీ చేసినా వినని వారి ప్రాపర్టీ పై చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఇంటి పన్ను సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆమె పట్టణ వాసులను కోరారు. పట్టణంలో పలువురికి ఇంటికి వెళ్లి ఇంటి పన్ను వసూలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జయ ప్రకాష్, శానిటేషన్ ఇన్స్పెక్టర్,గ్రామ పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 16న పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,మార్చి 15 (వార్తాప్రభ) :** ఈ నెల 16వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం ... పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపడుతున్నట్లు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. అదేవిధంగా డివిజనల్, మండలస్థాయిలో రెవెన్యూ క్లినిక్ లు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రజలు తమ రెవెన్యూ అర్జీలను ఈ క్లినిక్‌లలో అందజేయాలని సూచించారు. అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు కూడా నమోదు చేసుకోవచ్చని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

## అక్షర ఆంధ్ర ఫైనల్ పరీక్ష విజయవంతం

- 95,598 మంది పరీక్షకు హాజరు
- వాంబే కాలనీలో పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,మార్చి 15 (వార్తాప్రభ) :** అక్షరాస్యతను ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న అక్షర ఆంధ్ర ఫైనల్ పరీక్ష ఆదివారం ఎన్టీఆర్ జిల్లాలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ పరీక్షకు జిల్లాలో మొత్తం 97,047 మంది అభ్యర్థులను అక్షర ఆంధ్ర యాప్‌లో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేయగా, అందులో 95,598 మంది పరీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ విజయవాడలోని వాంబే కాలనీ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణను పరిశీలించారు. పరీక్షలు సజావుగా జరుగుతున్న తీరును అధికారులతో కలిసి పరిశీలించి అభ్యర్థులతో మాట్లాడి వారికి ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను ముఖ్యంగా మహిళల్లో అక్షరాస్యత పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా చదవడం, రాయడం, ప్రాథమిక గణితం మాత్రమే కాకుండా డిజిటల్ లావాదేవీలపై కూడా అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా జీవన నైపుణ్యాలు పెంపొందడంతో పాటు వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుందనిలిలి, దాని ద్వారా కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్య నోడల్ ఆఫీసర్ జి. ప్రసాదరావు, యూసీడీ పీవో ఎం.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవరంలో కన్నులపండుగగా శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

- ముఖ్యఅతిధిలుగా పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, మణి దంపతులు





**కిర్లంపూడి,మార్చి 15 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో శ్రీ సీతారాముల పట్టాభిషేక విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ పెద్దలు బొదిరెడ్ల సుబ్బారావు ఉమామహేశ్వరి దంపతులచే శ్రీ సీతారామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్న, విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలకు జగ్గంపేట ఎమ్మెల్యే,టిటిడి పాలక వర్గ సభ్యులు జ్యోతుల నెహ్రూ మణిమ్మ దంపతులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారాముల పట్టాభిషేక విగ్రహాలను దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ శ్రీ సీతారాముల పట్టాభిషేక విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కనులు పండుగ నిర్వహించు కున్నామని,శ్రీసీతారాముల పట్టాభిషేకం ధర్మ సంస్థాపనకు, సుపరిపాల నకు ప్రతీక సీతారాముల జీవితం అందరికీ స్ఫూర్తి అని వారి ఆశీస్సులతో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని ఈ కార్యక్రమం చేపట్టమన్నారు. ఈ కార్యక్రమంలో జీనుమణి బాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మాజీ ఎంపీటీసీ బోదిరెడ్ల పుష్పారత్నం,కంచుమర్తి రాఘవ, దాపర్తి సీతారామయ్య, బొడ్డేటి సుమన్,బిజెపి మండల అధ్యక్షుడు శరకణం రాజబాబు, బిజెపి పూర్వ అధ్యక్షుడు యడాలి రాంబాబు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188